ied on

ib[illegible]

చెన్నపురి

వావిలికొలను సుబ్బారా కృత గ్రంథములు.

రూ. అ. పై.

. శ్రీమదాంధ్ర వాల్మీకిరామాయణము, 3-వ కూర్పు

లఘుటీకతోడ కాలికో మొదటి సంపుటము . 4 0 0

" " రెండవ సంపుటము

సుందరకాండము . 1 0

2. శ్రీకృష్ణలీలామృతము, వచనకావ్యము ... 2

4

3 వ 0

4

ఇది నూ ... మహా ... పురా ... కృష్ణచర్య ... దు ... బడినది సమస్తాంధ్ర ...

0

0

8

2 ... పెద్దయ

4

1

గ్రంథ ...

తన గీతములు, రా ... 0

శ్రీరామాయనమః.

ఆర్యవిద్యోపన్యాసము.

మొదటి భాగము

(ఈయుపన్యాసము నగరి జగన్నాథపురమున జాతీయపాఠశాల స్థాపించుసమయమున ౧౯౨౧ సం॥ మార్చి నెల ౨౮-వ తేదియందు బ్ర. శ్రీ. వావిలికొలను సుబ్బరావుగారిచేఁ జరుపఁబడెను.)

ఇప్పు డెందుఁజూచినను జాతీయవిద్య యనుశబ్దము వినవచ్చుచున్నది. పెక్కుస్థలములందు జాతీయవిద్యాపాఠశాలలు నెలకొలుపఁబడుచున్నవి. ఇంతియగాక ప్రభుపోషితపాఠశాలల నిందింపఁబడుచున్నవి. ప్రభుపోషణము నిరాకరింపఁబడుచు ది. ప్రభువులు విద్యాభివృద్ధికై వేలకొలఁది ధనమిచ్చెద ను లోకులు వలదనుచున్నారు. కారణములేక కార్యము ప్టదు గావున నిట్టి విపరీతచర్యకుఁ బ్రబలకారణ ముండవలయును. కావున నిప్పుడనార్యస్థాపిత పాఠశాలలయందు నేర్పఁబడునది విద్యయగునా కాదా? కాదేని యేల కాదు? అందు దోష మేది కలదు? ప్రభువు లిచ్చుధనమును లోకులు నిరాకరింపనేల? ఇప్పుడు ప్రభుత్వమువారు నేర్పెడు చదువునకు జాతీయవిద్యకు భేదమేమి? ప్రభుత్వమువారు కేయుద్దేశముతో మన బాలురకుఁ జదువు నేర్పుచున్నారు? జాతీయము విద్య

మేది? జాతీయవిద్యను నేర్పుపద్ధతు లెవ్వి? ఆర్యులగు మన పూర్వుల విద్యాపద్ధతు లెవ్వి? ఆర్యవిద్య నేర్చినవా రెట్టివారై యుండిరి? అట్టివా రిట్టిగతికి రానేల? ఆవిద్యాపద్ధతు లీకాలమున నుపయోగించునా? అను నీవిషయములను బూర్ణముగఁ జర్చించినఁగాని యార్యవిద్యాప్రాశస్త్యము ననార్యవిద్యాజఘన్యత తెలియరాదు. కావున నీవిషయము లీవ్యాసమునందుఁ జర్చింప యత్నింపఁబడును.

జాతీయవిద్యకుఁ గాంక్ష చేయుటచేతనే యిప్పుడు పాఠశాలలయందు నేర్పఁబడునది విజాతీయవిద్య యని యేర్పడుచున్నది. జాతీయవిద్య యననేమి? విజాతీయవిద్య యననేమి?

జాతీయ మనఁగా నొకజాతికి సంబంధించినది. జాతియను పద మొకదేశమునఁ బుట్టి యేకవిధమైన నీతిమతాచారము గలవారిని దెలుపుచున్నది.* సంబంధ మనుపదము స్వస్థావేష, భాషాప్రయుక్తమై సహజమైన తగులమును దెలుపు

* "జాతి ర్జాతంచ సామాన్య" మ్మని యమరుఁడు. దీనివలన సమానభావము గలది జాతియని యేర్పడుచున్నది. రూపభేదముండినను భావభేద ముండరాదు. "జాయతే అనయా సుఖం జాతి" యని గురుబాలప్రబోధిక. సుఖము దీనిచేతఁ బుట్టును గనుక జాతియని పేరు. భావము సమానమైననే సుఖము గలదుగాని విరుద్ధభావమువలన సుఖము లేదుగదా.

"జాతిస్సామాన్యజన్మనోః" "జాయేతేభిన్నేష్వభిన్నాభిధానప్రత్యయా వనయేతి" భిన్నములయిన వస్తువులందు నభిన్నములయిన నామజ్ఞానములు దీనిచేతఁ బుట్టును. జాతీయవిద్య యనునది national education అను

న్నది. ఇట్టివిద్య జాతీయవిద్య. భిన్న దేశములఁ బుట్టి భిన్న నీతి మతాచారములుగలవారు విజాతు లగుదురు. అట్టివారి వేష భాషాదులతోడి సంబంధము విజాతీయము. జాతీయవిద్య సహజ సౌందర్యము వంటిది. ఇప్పుడు శీతాంగారముఖులైన మన దేశస్త్రీలు కొందఱు పాశ్చాత్యస్త్రీలవలెఁ గనఁబడవలయు నని ముఖమున బూడిదకొట్టుకొని చేసికొను వికారశృంగార ములవంటిది విజాతీయవిద్య. జాతీయవిద్య స్వదేశమునఁ బుట్టిన మూలికలతోఁ జేయఁబడిన యౌషధము. విజాతీయవిద్య భిన్నశీతోష్ణస్థితులు గల భిన్న దేశ భూములలోఁ బుట్టిన వేరు వెల్లఁకులతోఁ జేయఁబడిన మందువంటిది. జాతీయవిద్య తల్లి చనుఁబాలవంటిది. విజాతీయవిద్య యిప్పుడు సత్తుడబ్బీలలోఁ బాశ్చాత్య దేశములనుండి యావుపాలను పేర వచ్చు కన్నకసు మాలపుఁ బాలవంటిది. స్త్రీలు తమ యారోగ్యమును నాశము చేసికొని బిడ్డలకు డబ్బీపాలు పోయుట యెట్టిదో మనము విజా తీయవిద్య నేర్చుట యట్టిది. ఇఁక మన స్త్రీల చన్నులకుఁ బయో ధరము లను పేరు తొలఁగింపవలసిన కాలమును, గవులు స్త్రీ స్తన ములకు మాఱు డబ్బీలను, స్త్రీలను డబ్బీస్తనులని హార్లిక్స్తనులని వర్ణింపవలసిన కాలము దాపరించుచున్నది. హూణవిద్యాలయం బుత్తీర్ణులైనవారు మనలో నేమియున్నదని యడుగునట్లే మన

నాంగ్లపదములకుఁ దెలుఁగు. మన మందఱ మార్యులము కావున జాతీయవిద్య యనుటకంటె నార్యవిద్య యనుటే బాగు.

బిక్షలికి మీఁద బ్రాహ్మణులదూడలవలెఁ దల్లులకుఁ జన్నులుం డునా యని తంత్రుల నడుగుదురు. పురుషుల తెలివి తేఁటలగతి యింతే. ఇంతయేల? పాశ్చాత్యుల చలిదేశమునకు మన యుష్ణదేశమున కెంత తారతమ్యము గలదో వారి విజాతీయ విద్యకు మన స్వజాతీయవిద్యకు నంత భేదము గలదు.

జాతీయ విజాతీయభేదము కొంత యెఱింగితిమి. ఇప్పుడు మనవారు విద్యను గాంక్షించుటచేత నిప్పుడు పాఠశాలల యందు నేర్పఁబడునది యవిద్యయని యేర్పడుచున్నది. విద్య యననేమో యవిద్య యననేమో చూతము.

ఎఱుఁగ యోగ్యమైనది యను వ్యుత్పత్త్యర్థముగల విద్యా శబ్దమునకు జ్ఞానమని యర్థము. జ్ఞానము కలిగించునది యేది యో యదియే యెఱుఁగఁదగినది. అట్టిదానికే విద్యయని పేరు. జ్ఞానమనఁగా నెట్టిది? "మోక్షధీర్జ్ఞాన"మ్మని యమరుఁడు. మోక్షసాధనమైన బుద్ధికి జ్ఞానమని పేరు. "అన్యత్ర విజ్ఞానం. విరూపం జ్ఞానం విజ్ఞానం." నరునికి మోక్షార్థమైన జ్ఞానమే హితముగనుకఁ దదితరజ్ఞానము విజ్ఞానము. ఇప్పుడు పాఠశాలల యందు నేర్పఁబడునది యీ విజ్ఞానముకూడఁ గాదు. అజ్ఞానము అవిద్య నేర్పఁబడుచున్నది.*

---

* అవిద్య యనఁగా నజ్ఞానమని మాత్రమే కాదు. విపరీతజ్ఞానముకూడ.

"So finally Avidya does not mean mere ignorance, mere absence of knowledge but perverted knowledge."

The Science of Social Organisation.

"అజ్ఞానేనావృతంజ్ఞానం తేనముహ్యంతిజంతవః" యన్నట్లు మన పూర్వులయొక్క విద్యలయు మహిమను మఱచిపోఁజేయు నట్టియు నిహమునకుఁ బరమునకుఁ గూడఁ గొఱగాకుండఁజేయు నట్టియుఁ జదువు నేఁటి పాఠశాలల నేర్పఁబడుచున్నది. చికిత్సకుఁ డౌషధప్రయోగము చేయుటకుముందు రోగనిదానము, పరిణామము, చికిత్సచేయకుండిన ఫలము నాలోచించును. అట్టులే మనము చేయవలసియున్నది.

విజాతీయవిద్య యను మహావ్యాధిచే మన దేశజనులు పీడింపఁబడుచున్నారు. ఈరోగ మెట్లుత్పత్తి యయ్యెను? ఎట్లు పరిణమించెను? వ్యాధిలక్షణము లెంతవఱకు స్పష్టముగాఁ గానవచ్చుచున్నవి? చికిత్సచేయకుండిన ఫల మేమిగా నుండు నని విచారింతము.

ఈవిచారమునకు ముందు మన మొకవిషయమున హెచ్చరిక కలిగియుండవలయును. కొందఱు భ్రాంతచిత్తులు రోగపీడితులు కాకుండియుఁ దమ్మేదో వ్యాధి పీడించుచున్నదని స్వసంకల్పసృష్టవ్యాధులచే బాధపడుచుందురు. మన మీతెగలోఁ జేరకున్నారమనుట నిశ్చయపఱుచుకొనవలయును. ఇది తెలిసికొనుటెట్లు? పూర్వ మార్యవిద్యాప్రవీణులైన మనపెద్దలున్న స్థితియు నిప్పు డనార్యవిద్యావంతులమయిన మనముండు స్థితియుఁ బోల్చిచూచిన స్పష్టమగును.

విద్యాపరమోద్దేశము.

"ప్రయోజన మనుద్దిశ్య న మందోఽపి ప్రవర్తతే" యన్నట్లు ప్రయోజన ముద్దేశింపక మందుఁడును నొక కార్యము చేయఁ

బూనుకొనఁడు. కావున మనపూర్వులు విద్యకుఁ బరమోద్దేశము నేమిగా నెంచియుండిరో చూడవలసియున్నది. మన యార్యమతప్రకారము ప్రపంచమంతయుఁ బ్రకృతి పురుషుఁడనను రెండు పదార్థములచే నిండియున్నది. పురుషుఁడే యాత్మ. ఆత్మకానిదంతయు ననాత్మప్రకృతి. ఆత్మ నిత్యుఁడు. శాశ్వతుఁడు. జన్మజరామరణ రహితుఁడు. అనాత్మ యనిత్యము. సర్వదా వికారమునొందుచు క్షయించుచుండునది. కర్మబలముచే జీవుఁడు ప్రకృతికి వశుఁడై చిక్కి యల్లాడుచున్నాఁడు. దూరప్రయాణము చేయఁగోరి దుష్టాశ్వము నెక్కిన రౌతు వివేకియేని యెట్లు దానిని మెల్లమెల్లగ హెచ్చరికతో సరియైనత్రోవకుఁ దెచ్చుకొని గమ్యస్థానము చేరునో యటులే దేహియు దేహమును గాపాడుకొనుచు దానికి వశుఁడుగాక దానిని దిన్నదిన్నగ వశపఱుచుకొనుచు సరియైనమార్గమునకుఁద్రిప్పి మోక్షసిద్ధి నొందవలయును. నావ సహాయములేక సముద్రప్రయాణ మెట్లు కొనసాగదో దేహములేకుండినచో బద్ధాత్మ మోక్షసిద్ధి గాంచనేరదు. అని యీవిధముగ నాలోచించి యిట్లు తీర్మానించుకొనిరి.

మనకు (ఆత్మలకు) గమ్యస్థానము కేవల సుఖపూర్ణము దుఃఖరహితమునగు స్వగృహ మొకటి గలదు. అదియే మనకు శాశ్వతమైన యునికి. అందుఁ జేరిననే మనము సుఖింతుము. మనము సత్రములందో చలిపందిళ్లయందో చెట్లమొదళ్లనో నిలిచి

కట్టుకొనివచ్చిన చలిదికూడు దిని యొక్కొక్కదిన మొక్కొక
చోట నిలిచి వేకువకాఁగానే మరలఁ బయనించు బాటసారు
లము మనము బుద్ధిమంతులమయితిమా శీఘ్రముగ స్వగృహ
ముఁజేరి యందుండు తల్లిదండ్రులను భార్యను (ముక్తికన్యను)
గూడి సుఖముగ నుండఁ గోరవలయును గాని త్రోవలో బాగు
చేసి దుఃఖపడుచుండరాదు. ఏవిధముగఁ బోయిన మన మిట్లు
సుఖముగఁ జేరుదుమని యాలోచించుచు మార్గములడిగి తెలిసి
కొనుచు నేకార్యములచేసిన ప్రయాణము శీఘ్రముగ సాగునో
యాకార్యము లెట్లు చేయవలయునో యావిధానము తెలిసి
కొని చేయుదమని తీర్మానించికొనిరి. కావున వా రాత్మసేవ ప్రధా
నముగను దేహసేవ గౌణముగను నుంచుకొని రెంటిలో దేనిని
మానక, మానవలసి వచ్చినపుడు దేహసేవయే మానుచుం
డిరి. మన పూర్వుల దృష్టియంతయు నేకాగ్రముగ దీని
యందే పాఱుచుండెను. వారి వంశముల జన్మించిన మనకు
నిది సహజముగ లభించినది. ఇట్లు సహజముగ లభించినట్టియు
ననుత్తమము నిశ్చయసుఖము నగుమార్గమును వదలి తద్విరుద్ధ
మగుదానిని దెచ్చిపెట్టుకొందుమేని మనకంటెఁ గష్టులు నికృ
ష్టులు భ్రష్టులు దుష్టులు లోకమున మఱి యెవ్వరుందురు?

పాశ్చాత్యులో యనాత్మప్రియులు. ఆత్మజ్ఞానశూన్యులు
వారికిఁ గడుపే దేవత గావునఁ గుడుపే ప్రధానము. దినమున
కెన్నిమార్లైనను బొట్టకుఁ బోయుచుందురే పరమార్థ మన

కాఠిన్యము. కావునఁ బొట్టకూటికై యేమార్గముననైనఁగాని ధనమార్జించుటయందే వారికి నేకాగ్రత. వారిలో మతాభిమానులకును వారమున కొకసారి సంతసవచ్చినట్లు దేవుఁడు నచ్చును. ఇంతయేల? మనము రాముఁడు కృష్ణుఁడు గోవిందుఁడు నారాయణుఁడని దేవనామము లుంచుకొనిన, వారో రాయి మేజోడు చెట్టు గుట్ట లోనగు నామధేయము లుంచుకొందురు. దీనివలననే వారి చిత్తవృత్తి తెలియనగును గదా. వీరికి నెత్తుటికూటియందుఁ బ్రీతి మెండు. పరహింస వినోదక్రీడ. పరధనములు పప్పుబెల్లములు. ఇంగ్లాండుదేశములో నెందైన నొకయూర నొకవీథిలో హింసాభూయిష్ఠమైన విషాదాంతనాటకమును మఱియొక వీథిలో శృంగార హాస్యరసభూయిష్ఠమైన నాటకమును బ్రదర్శించుట గలిగెనేని జనులందఱు మొదటిదానిని జూడఁబోదురుగాని రెండవదానిని జూడ నెవ్వరు పోరని యొకరు వ్రాసియున్నారు. 5-3-1921 తేదిగల హిందూపత్రికయందు రవీంద్రనాథ ఠాకూరుగారు వ్రాసినది. మీరందఱు చదివియేయుందురు.* ఇంతయేల, ప్రత్యక్షము

---

* "Ever since my arrival in London I have been so much surrounded by crowds of people that correspondence has become well-nigh impossible. From all I see and hear I now understand one thing very clearly, more clearly than ever before; that, at present we are fully and fatally under the heels of carnivorous English. They are overbearingly powerful.

నకుఁ బ్రమాణములు వలయునా?

మేల? ఇట్టివారి విద్య మన

గావున మన దేహమునస్తత్వములకు

కాని విద్య కాదని మున్నే వచించియుంటిని

పాశ్చాత్య ప్రాబల్యము లేకముందు

విద్యలు ప్రబలియుండెనో చూతము.

హూణులు వ్యాఘ్రప్రాయులై

At the time of the frightful Engl... Punjab last year, I thought they might ... accidental, due mainly to grotesque ... the official reports of the Parliamentar... subject, I now thoroughly realise that ... brutality permeats every particle of bl... their veins, and is indelibly ingrained in ... of their bones. Some of these human ... even admired the blood sodden feats of ... "Splendid Brutality." In this connecti... more than shocked at the revolting signs ... ferocity amongst the women of England. Th... come when we must be thoroughly ... have nothing, absolutety nothing, to ... British Government and the British ... anything from them is to insult one's ...

THE HINDU, ...

దీనివలన వారియందు ఘోరమైన వ్యాఘ్రత్వము

స్పష్టముగా స్పష్టపడుచున్నది.

ములలో జీవించుచుండిన కాలమున మనపూర్వు లెంతో నాగరకులై నానావిద్యలఁ బ్రవీణులై యుండిరని పాశ్చాత్యులే వ్రాసియున్నారు.

"If I were to look over the whole world to find out the country most richly endowed with all the wealth, power, and beauty that nature can bestow, in some parts *a very paradise on earth*—I should point to India. If I were asked under what sky the human mind has most fully developed some of its choicest gifts, has most deeply pondered on the greatest problems of life, and has found solutions of some of them which well deserve the attention even of those who have studied Plato and Kant—I should point to India. And if I were to ask myself from what literature we here in Europe—we have been nurtured almost exclusively on the thoughts of the Greeks and the Romans and of one Semitic race, the Jewish—may draw that corrective which is most wanted in order to make our inner life more perfect, more comprehensive, more universal, in fact more truly human in life, not for this life only, but a trans-figured and eternal life, again I should point to India.—Professor Max Muller's *India. What can it teach us*? Page 8.

"India is the source from which not only the rest of Asia but the whole Western World derived their knowledge and their religion."—Professor Heeren's *Historical Researches* Vol. II, P. 45.

"Whatever sphere of the human mind you may select for your special study, whether it be language or religion, or mythology, or philosophy, whether it be laws

or customs, primitive art or primitive science, every where you have to go to India, whether you like it or not, because some of the most valuable and most instructive materials in the history of man are treasured up in India and in India only."—Max Muller.

"Though now degraded and abased, yet we cannot doubt that there was a time when the Hindu race was splendid in arts and arms, happy in government, wise in legislation, and eminent in knowledge."—Calcutta Review, December 1861.

"That the Hindus were in former times a commercial peo le we have every reason to believe—the labours of the ndian loom have been universally celebrated, silk has been fabricated immemorialy by the Hindus, we are also told by the Greecian writers that the Indians were the wisest of nations, and in metaphysical wisdom they were certainly eminent; in astronomy and mathematics they were equally well versed; this is the race, who Dionysius records:—

"First assayed the deep
"And walted merchandize to coasts unknown
"Those who digested first the starry choir
"Their motions marked and called them by their names."

"Where can we look for sages like those whose systems of philosophy were the proto-types of those of Greece, to whose works Plato, Thales, Pythagoras were disciples? Where shall we find astronomers whose knowledge of the lanetary system yet excites wonder in Europe, as we l as the architects and sculptors whose

works claim our admiration, and the musicians who could make the mind oscillate from jo to sorrow, from tears to smiles, with the change o nodes aud varied intonations."

ఇట్టి యనువాదము లెన్నియో నీయఁగలను. దీనివలన మన పూర్వు లెట్టి యుత్కృష్టదశ నలంకరించియుండిరో తెలియనగు. వారు పూర్ణముగ శోధించివిడువని విషయమే లేదు, క్రీస్తు మనదేశములోఁ బదునేడు సంవత్సరములుండి యోగ్యముగ యోగవిద్య నేర్చి యిక్కడ నధికప్రసంగితనముచేయ వెడలఁగొట్టఁబడఁగాఁ దన దేశమునకుఁ బోయి చెట్టులేనిచోట నాముదపుఁజెట్టు మహావృక్షమన్నట్టు లక్కడఁ బ్రసిద్ధికాంచెను.

ప్రథమ వేదాంతులు మనవారే. ప్రథమ జ్యోతిషికులు మనవారే. ప్రథమ గణకులు మనవారే. ప్రథమ నావికులు మనవారే. ప్రథమ వైద్యులు మనవారే. పాశ్చాత్యులకు నేఁటికి దుర్బోధమగు మంత్రశాస్త్రము యోగశాస్త్ర మస్త్రవిద్య వీనిలోఁ బ్రథములు మనవారే. అన్నిటఁ బూర్ణులు మనవారే.

ఇంద్రుని వృషణములు పడిపోఁగా మేషవృషణములు మరలఁ దగిలింపఁబడెనని శ్రీమద్రామాయణమునఁ గలదు గదా. ఇంతటి శస్త్రచికిత్స నేఁటికిని పాశ్చాత్యు లెఱుంగరు. యంత్రసాహాయ్యముచే నిప్పుడు పాశ్చాత్యులు చేయు కార్యములకంటె గొప్పకార్యముల నేసహాయములేక మన పూర్వులు

చేసిరి. మన పూర్వుల విద్యాధిక్యము గుఱించి యెంతైన వ్రాయవచ్చునుగాని యది లంకణములలో మనుగుడుపులు స్మరించుటగా నుండును.

మన పెద్ద లెంతటి యున్నతస్థితియందుండిరో మన మంత నీచస్థితియం దున్నారము. ఊర్ధ్వలోకమునుండి యధోలోకమునఁ బడితిమి. మన పెద్దలకంటె నుత్తములు లేరు. మనకంటె నధములు లేరు. దీనికిఁ గారణ మేమి? వారు విద్యాధికులు. మనము విద్యాహీనులము. కావున వారు స్వతంత్రులు. మనము దాసులము.

కుటుంబకలహమైన మహాభారతయుద్ధము మన క్షీణదశకుఁ బ్రథమకారణము. ఈవ్యాధి యిప్పటికిని కుదిరినది కాదు. ఇప్పటికిని మెచ్చులకు నిచ్చకాల కుచ్చిత్రాగువారు మన యందుఁ గలరుగదా.

తదనంతరము పృథ్వీరాజు లోనగువారు చెడుటకుఁ గుటుంబకలహమే కారణము. రెండుపిల్లులు పెసలయుంటకై కలహించి క్రోఁతిని మధ్యవర్తిగా నుంచుకొనినట్లు కొందఱన్య దేశజుల తోడ్పాటు కోరిరి. వారు క్రమముగ నుభయపక్షముల వారిని ధ్వంసముచేసి రాజ్యమే యాక్రమించి దేశప్రభువు లయిరి. అయినను దురుష్కులీదేశమందే నెలకొనినవారగుటచేత దేశమునకు విశేషనష్టి లేదాయె. తరువాత వచ్చిన పాశ్చాత్యులు "తినుదము తినుదము తినివాఁచిపోద" మన్నట్లు

లిక్కడిసర్వ మూడ్చి తమ దేశమునకుఁ గొనిపోసాగిరి. కావునఁ జన్నము నాట్యమాడుచోటఁ బెద్దమ్మ తాండవమాడుచున్నది.

శ్లో॥ "న్యాయేనకించి త్కపటేనకించిత్, చౌర్యేణకించిత్
కలహేనకించిత్, కించిచ్చకించిచ్చ హరంతిసర్వ"

మన్నట్టు లాంగ్లేయు లేదో యొకవిధముగ మన దేశమునకుఁ బ్రభువులైరి. భగవత్కటాక్షము వీరియందుండి తొలఁగువఱకు వీరే మనకుఁ బ్రభువులు. కావున మనకు వీరు విద్యాబోధన మేయుద్దేశముతోఁ బ్రారంభించిరో యేయుద్దేశముతోఁ గొనసాగించుచున్నారో చూతము.

ప్రథమ రాజప్రతినిధియగు వారన్ హేస్టింగ్సువారు—

"The question before us is simply whether, when it is in our power to teach this language (English), we shall teach languages in which by universal confession there are no books on any subject which deserve to be compared to our own. Whether, when we can teach European science, we shall teach systems which by universal confession, whenever they differ from, those of Europe, differ for the worse; and whether, when we can patronize sound philosophy and true history, we shall countenance at the public expense medical doctrines which would disgrace an English farrier-astronomy which would move laughter in the girls at an English boarding school —history abounding with kings thirty feet high and reigns 30 thousand years long—and geography made up of seas of treacle and seas of butter."

"We are not without experience to guide us. History furnished several analogous cases and they all teach the same lesson. They are in modern times, to go no further, two memorable instances of the great impulse given to the mind of a whole society—of prejudice overthrown, of knowledge differed, of taste urified,—of arts and sciences planted in countries wh ch had recently been ignorant and barbarous. What Greek and Latin were to the contemporaries of More and Ascham our tongue is to the people of India. The literature of England is now more valuable than that of classical antiquit . I doubt whether the Sanskrit Literature be as valuab e as that of our Saxon and Norman progenitors. In some departments, in history for example, I am certain it is much less so." అని లిఖించిరి.

వీరి యభిప్రాయము ప్రకారము మనదేశమునఁ జదువఁదగిన గ్రంథమే లేదు. ఉన్నవి యుత్త కొఱగానివి. సంస్కృత వాఙ్మయమంతయుఁ గలిపినను బెట్టెఁ డాంగ్లేయపుస్తకములకు సరిరావు. ఈదొరవారే భగవద్గీతను శ్లాఘించి పీఠిక వ్రాసియున్నారు. కావున వీరు దేశభాషల నిర్మూలించినను సంస్కృతమును నిర్మూలింపక కొంత ప్రోత్సాహపఱిచిరి.

గొఱ్ఱెను దినువాఁడు పోయిన బఱ్ఱెను దినువాఁడు వచ్చునన్న సామెత సార్థకపడ వీరివెనుక వచ్చిన బెంటిక్కుప్రభువుగారిట్లు వ్రాసిరి.

"The Governor-General of India-in-Council is of opinion that the great object of the British Government

ought to be the promotion of European Literature and science amongst the natives of India and that all the funds appropriated for the purposes of education would be best employed on *English education alone.*

He directs that no stipend shall be given to any student who may hereafter enter these (Sanskrit and Arabic) Institutions ... ...

"It has come to the knowledge of the Governor-General in Council that a large sum has been expended by the committee in the printing of oriental works. His Lordship-in.council directs that no portion of the funds shall hereafter be so employed.

"His Lordship in council directs that all the funds which these reforms will leave at the disposal of the committee be henceforth employed in imparting to the native population a knowledge of English literature and science through the medium of the English language."

Resolution of the Government of Lord W. Bentick, dated 7-3-1835.

అని యింతవఱకు సంస్కృతమునకు నరబ్బీభాషకుఁ బ్రభుత్వమువారు చేయు ధనసహాయమును బొత్తిగ నిలిపి సంస్కృతభాషాగ్రంథముల ముద్రింపరాదనియు నాంగ్లభాషమాత్రమే యీదేశమువారికి నేర్పవలసినదనియు శాసించిరి. ఇట్టి శాసనమునకుఁ గారణ మిట్లు చెప్పఁబడెను.

"the money spent on the Arabic and Sanskrit Colleges was not merely a dead loss to the cause of tr th; it was bounty money paid to raise up champions o error and call into being an oriental interest which

was bound by the conditions of its existence to stand in the front of the battle against the progress of European literature." Trevelyan on the Education of the People of India, pages S7-91.

సంస్కృతభాషాభ్యాసమును ననుమతించినయెడల నది యూరోపీయ వాఙ్మయాభివృద్ధికి నెదురొడ్డి నిలుచునఁట. కావున దానిని హతముచేయవలయుననియు నైరోపీయ వాఙ్మయము మాత్రమే యభివృద్ధికిఁ దెచ్చి హిందువులకు నేర్పవలయుననియు మీఁదితీరుమానమున కుద్దేశమని స్పష్టమయ్యె.

ఇంతతోఁ బోయిన మేలే. ముఖ్యకారణము వేఱొండు కలదు.

"To make a new race of the Hindus one would have to begin by undermining the very foundations of their civilisation, religion and polity and by turning them into atheists and barbarians." ABBE DUBOIS.

"In fact one of the main objects of the introduction of English as the medium of instruction and the Engilsh language as the chief subject of study was to undermine gradually, and if possible to subvert eventually the religions and civilisation of India."

K. M. Painkhar B. A. (oxon).

ఆంగ్లభాషామూలమున విద్యనేర్పవలయుననియు నాంగ్ల భాషాపఠనము ముఖ్యమనియు వానిని ప్రవేశపెట్టుటకు వాస్తవమైన ముఖ్యోద్దేశ మేమనఁగా, హిందూదేశములోని మతములను నాగరికతను క్రమముగ గోతిలోఁ ద్రోయుటయు సాధ్య

మైనచోఁ దలక్రిందు చేయుటయు నై యున్నది. ఈయుద్దేశ మా కాలమున నాంగ్లేయులకందఱకుఁ గలదనియే తోఁచెడిని. ఆ కాలము మాటయేల? ఈ కాలమున నిప్పుడు డాక్టరు రోజర్సులను క్రైస్తవదూత యేమి వ్రాయుచున్నాఁడో చిత్తగింపుఁడు.

"Now let us look at the nine hundred million Asiatics. They are stnbbornly op osed to the English speaking nations. They are still n a barbarous condition, and ungrateful to God. Therefore, it is but natural that the two hundred million Whites should rule over the nine hundred million Asiatics. If the people of Asia remain obdurate and refuse to adopt Christianity, we should even resort to war for converting them into our faith. Our rise or fall largely depends on our victory or defeat in the racial stuggles which are to ensue soon."

900 లక్షల ఆసియాఖండవాసు లింగ్లీషుభాష మాటలాడు వారికి విరోధులుఁట. వారు దేవునకుఁ గృతఘ్నులుఁట మొఱకులుఁట, కాఁబట్టి 200 లక్షల శ్వేతముఖులు వారిపై నధికారము చేయుట స్వభావసిద్ధమఁట. ఆసియాఖండమువారు క్రీస్తును దమదేవుఁ డని యంగీకరింపకపోయిరా యుద్ధముచేసియైనఁ దమ మతములఁ గలుపుకొనవలయునఁట. ఔరా వీరి కన్నులకు మనమెంత నీచులము నాడంగులమైతిమి! శాంతము పాపము. 1857-లో నొక దొరవారు శ్రీరాములనుగుఱించి వ్రాయుచు హిందువులంతఱు క్రైస్తవులయినప్పుడును వారు శ్రీరాములను

ఏసుపటాలరనియుఁ క్రీస్తుప్రక్కన మేరివలెఁ *కౌసల్యనుగూడ చేసమాత్రగాఁ బూజింతురనియు వ్రాసెను.† వీరి కోరికలన్నియు నేలపాలాయెను. ఈప్రబలాభిలాష క్రైస్తవమతబోధకులందు విశేషముగఁ గలదు. హిందూమతము నెదుటఁ దమ

---

* ఈమేరి నపతనుగురించి కృష్ణలీలామృతమున శ్రీకృష్ణావతారతత్త్వపీఠికయందుఁ జనువుఁదు. మేరీప్రక్కఁ గౌసల్యయఁట!! అంత పాపకాలము వచ్చునా? మన మారియే యీ మేరి యయ్యెఁగాఁబోలు.

† మనముల మ్లేచ్ఛవిద్యయం దాధారపడి యుండుటచేత నది మనకుఁ బెట్టనికోట యై యున్నది. కావున మనల మతభ్రష్టులఁ జేయవలయునను పాశ్చాత్యుల తలంపు కొనసాగినదికాదు. కాని యనాత్మవిషయములైన వాణిజ్యాదుల వారు సంపూర్ణజయము నొందిరి. ఇప్పుడు పాశ్చాత్యులు యంత్రసహాయముచేఁ జేయు వస్త్రములకన్న మేలైన వస్త్రములను మన సాలెవాండ్రు మగ్గములందుఁ జేతితో నేయుచుండిరి. ఆకారణముచేతఁ బాశ్చాత్యుల వస్త్రము లీదేశమున వెలపోకుండెను. దానినిమిత్తమై ప్రభుత్వమువారు ప్రతి సాలెమగ్గమునకు భరింపరాని పన్ను విధించిరి. [redacted]. అంతియగాక యీ దేశమునుండి పరదేశమున కెగుమతియగు వస్త్రములపై విస్తారమైన యెగుమతిపన్ను విధించిరి. వారి దేశమునుండి వచ్చు వస్త్రములకుఁ జేసనసమాత్రము పన్నునుపించుకొనునట్లల్పపుఁబన్ను విధించిరి. ఈవిధముగ మన దేశములోని నేఁతపనులన్నియు నిర్మూలింపఁబడెను. సాలెవాండ్రు బికారులయిరి. మనము వస్త్రములకుఁ బరాధీనుల మైతిమి. రాట్నములన్నియు మూలఁబడెను. కావునఁ బ్రత్తి పాశ్చాత్యులకే వారడిగినవెల కియ్యవలసి వచ్చెను. దానిని గొనిపోయి దానితో వస్త్రముల నేసి యొకటికి నాలుగింతలు వెలపెట్టి మనకే వారు మరలఁ గొనఁబెట్టుచున్నారు.

"endeavours were made, which were fatally successfull, to repress Indian manufactures and to extend British manufactures. The import of Indian goods to Europe was refused by prohibitive duties; the export of British goods to India was encouraged by almost nominal duties. ... ... 1816-17 'India not only clothed the whole of that vast population, but exported £1,659,438 worth of goods.' Thirty years later the whole of this export had disappeared. and India imported four millions sterling of cotton goods. ... ... When Queen Victoria ascended the throne in 1837, the evil had been done. But nevertheless there was no relaxation in the policy pursued before. Indian silk handkerchiefs had still a sale in Europe; and a high duty on manufactured silk was maintained. Parliament enquired 'how cotton could be grown in India for British looms' not how Indian looms could be improved. Select committees tried to find out how British manufactures could find a sale in india, not how Indian manufactures could be revived. ... ... During a century and a half the commercial policy of the British rulers of India has been determined, not by the interests of Indian manufacturers, but by those of British manufacturers. The vast questions of manufactured goods which were exported from India by the Portuguese and Dutch by Arab and British merchants, in the seventeenth and eighteenth centuries, have disappeared. (R. C. DUTT.)

డిసెంబరు 1906 లో పెన్న్యుల్గ్ జేసొంవా గల్లు వ్రాసిరి.

"one cannot read such an indictment of England by one of her most capable Indian officials without a feeling of humiliation. The quite recent story of the im-

position of an excise duty on Indian goods which did not compete at all with any Lancashire goods and yet affected seriously the rival mills of India, is a disgrace to Lancashire as well as to the English Government. 'It is quite certain that if India had as many votes as even the single county of Lancashire, that scandalous duty would never have been imposed. When shall we get to govern us 'men of truth, hating unjust'?"

1908 లో జే నిస్బెట్ దొరవారిట్లు వ్రాసిరి.

"As regards Swadeshi, certainly so far as fiscal matters are concerned, the history of the Indian tariff under Crown Government has been one long and almost continuous betrayal of Indian interests in order to win the Lancashire vote for party purposes.

దీనివలనఁ గలిగిన ఫల మిది.

"The weavers of India were, until recently, a very prosperous class, but the importation of machine-made piece-goods from Manchester has, of late, thrown many thousands of them out of employ. These dragged on a life of poverty for some years, and at last either died of semi-starvation, are were forced by necessity to become menial servants or tillers of the soil.

J. N. BHATTACHARYA, "Hindu Castes & Sects."

ఈవిధముగఁ నిర్మూలింపఁబడినవారు సాలెవాండ్రు మాత్రమేకారు. గొప్ప కట్టడములు కట్టవలసినప్పుడంతయు యూరోపు పనివాండ్రే పిలిపింపఁబడుచుండుటచే శిల్పవిద్యానిపుణులు నశించిరి. ఈవిధముగ వారు వీరన నేల, తుదకు నెఱుకల చెంచుల యేనాదుల మాలమాదిగల నోటికిఁగూడుకూడఁ దీయఁబడెను.

మతము సూర్యునియెదుటి దీపమువలె బవిసాటిపోయినను "అక్కయారాటమేగాని బావ బ్రతుకఁడ"న్నట్టు వీరియారాట ముపశమించినదికాదు. ఆవృత్తి విడిచిన వారికి బ్రతుకుమార్గ మెద్ది? ఈవృత్తితో వారు బ్రతుకనలసియున్నారు. వారికి రాజా శ్రయము కలదు. కావున వా రెన్ని వెఱ్ఱివెక్కుడులు వదరినను జెల్లుచున్నది.

దేశభాషాపతనము నిచ్చగించుటకుఁ గారణము మన దేశా భిమాన మతాభిమాన స్వాభిమానములఁ జంపుటకుమాత్రమే కాదు. మనము కట్టెలుకొట్టుటకు నీళ్లుచేఁదుటకు మాత్ర ముప యోగపడు పశుప్రాయులమని వారి యభిప్రాయము. ఆకారణ మున మనము బానిసలుగా నుండుటకుఁ దప్ప మఱిదేనికిఁ గొఱ గామని వారి తలంపు. అట్టిస్థితిలో మనల నుంచినయెడల మనపై వారు సర్వకాలము శాశ్వతముగ సవారీచేయుట సులభమని వారి యుద్దేశము. ఇప్పుడు వారు నేర్పు విద్యాపద్ధతులే యిం కను గొన్నికాళ్లు సాగెనా వారి కోరిక పూర్ణముగ నెఱవేఱును. పుట్టుగతులు పునర్జన్మములేని స్థితియందు మనవారు శాశ్వత ముగా నుందురు. ఇంగ్లాండుదేశ విస్తీర్ణము మన మైసూరురాష్ట్ర మంతది. ఇంతదేశపు రాజకీయకార్యములు నిర్వహించుటకు నాంగ్లేయులందఱు తమదేశమువిడిచి వచ్చినను నొకమూలకుఁ జాలరు. వారికార్యములు నిర్వహించుటకు నిచ్చటఁ గూలి వాండ్రు కావలసియుండెను. వారికిఁ దమభాష రాకుండినఁ గార్యతంత్రము నడువదు. కావునఁ దమభాష నేర్పిఁ గూలి

వాఙ్మయమును సృష్టింపఁబడనిచ్చెను. ఇప్పుడును పాఠశాలలలోఁ జదివి బి.ఏ.డీలు, ఎం.ఏ.డీలు సంపాదించినవా రందఱు నాపనికే గదా యుపయోగపడుచున్నారు. ఆ కూలికూటికే కదా మనవారు కొందఱు దేశాభిమానమైన విడిచి యెంగిలాకులకుఁ గుక్కలవలెఁ గాటులాడుచున్నారు. ఆంగ్లభాషయైనను దొలుత నద్రోహబుద్ధితో నిర్వంచనముగానే నేర్పఁబడుచుండెను. ఇటీవల నాంగ్లభాషయందుండు స్వదేశాభిమానము గలిగించు పుస్తకములనుగాని వీ రీదేశమున వర్తించిన యథాస్థితిఁ దెలుపు చరిత్రములనుగాని మనదేశమునఁగల విశేషములఁ దెలుపు గ్రంథములనుగాని మనదేశ చరిత్రలుగాని మర్మము విడిచి చదువనిచ్చుట లేదు. బాలురు చదువు పుస్తకములం దెందును నీతిమతాచారముల బోధించు వాక్య మొండైనఁ గానరాదు. దైవభక్తి గురుభక్తి పితృభక్తి సదాచారసంపత్తి తెలుపు పాఠ మొండైన లేదు. కుక్కకు నాలుగు కాళ్లుండును. ఏనుఁగు భూమిమీఁద నాలుగడుగుల యెత్తున నుండును. మంగలరంగఁ డేమిచేయుచున్నాఁడు. తలగొఱుగుచున్నాఁ డిటువంటి పాఠములే మెండుకొనియున్నవి. బాలురవిద్యయందుఁ దల్లిదండ్రుల కధికారము లేదు.

పాశ్చాత్య విద్యాఫలము ననుభవించుచున్నారము. స్వవిద్యాభిమానము తొలఁగెను. స్వమతాభిమానము నశించెను. దేవ గురు వృద్ధ పితృభక్తులు నిర్మూలమయ్యెను. సదాచారము కాటికిఁ బోయెను. మన భాషాగ్రంథములం దుండునవి యన్నియు మిథ్యలని తోఁపసాగెను. మన దేవుఁడు జాఁడు

చోరుఁడు దురాచారుఁడని మనమే చెప్పునట్లయ్యెను. మన మత
ము పుస్తకమని తలఁచునట్లయ్యెను. పందులవలెఁ దినుటే జీవితో
ద్దేశమయ్యెను. పశువులవలెఁ గ్రీడించుటయే పరమావధియ
య్యెను. ధననష్టము కష్టము నారోగ్యహానినైన నోర్చి నటుల
వలెఁ బరదేశివేషములు వేసికొని తిరుగుటయే ప్రధానమ
య్యెను. కాఫీనీళ్లు తేయాకునీళ్లు విషములని పాశ్చాత్యులే
నెత్తిమీఁద నోరుపెట్టుకొని కొట్టుకొనుచున్నను స్నానసంధ్యాదు
లేవియు లేక కన్నకసుమాలపువారి యెంగిలిబోకులతో వేళ
వర్జ్యము లేక పొట్టకుఁబోయుట నిత్యశ్రాద్ధమయ్యెను. బ్రాహ్మణు
కల్లుగుడిసెలు వీధికఁ బడియయ్యెను. హీనజాతులు కల్లు మానిరి
కాని భ్రష్టబ్రాహ్మణులు కాఫీనీళ్లు మానరైరి. వేళా వేళలు భోజ్యా
భోజ్యములను విచారమే శూన్యమయ్యెను. ముండలును గాక
ముత్తైదువులను గాక పునర్వివాహమను పేర బహిరంగవ్యభిచార
మునకై తలలు పెంచుకొనిన ముండలవలెఁ దలలు బొడగట్టు
టయ్యెను. అది బౌనిసలక్షణ మనుజ్ఞానము పోయెను. ప్రభు
త్వమువారియొద్దఁ గూలిచేసికొని జీవించుటకుఁ దప్ప వేఱు
యోగ్యత లేదాయెను. మీకు మే ముద్యోగము లీయమని
వారు తిట్టిపంపుచున్నను నెంగిలియాకులు పాఱవేయువారి
వెంటఁబోవు కుక్కలవలె వారివెంటఁ దిరుగుటయ్యెను. తన
పాలు తానే త్రాఁగు గోవులవలెఁ బాలను గాఁపులు కాఫీనీళ్ల
కుపయోగించుటచేఁ బాలు పెరుఁగు నెయ్యి దొరకుట దుర్లభ
మయ్యెను. కర్షకులు వ్యవసాయము చేయుట హీనమని యెంచి

పల్లెటూళ్లయం దుండుటమాని నగరములఁ జేరి చలువవస్త్రములు సదాధరించి వన్నెవిసనకఱ్ఱలవలెఁ దిరుగుచుఁ దనుభాషలనే పరాధీనముఁ గావించుటయు నష్టులా లగుటయు సంభవించెను. బ్రాహ్మణుల భ్రష్టత్వ మనివార్యమాయెను. ఇంతయేల. ఎన్ని చెప్పుదును. స్వీయ ద్వేషము పరకీయాభిమానము నాటుకొనెను.* ఈవ్యాధి యింకను ముదిరిన నెట్లు పరిణమించునో తెలిపిగలవా రాలోచింతురుగాక. ఇవన్నియు విజాతి విద్యాభ్యసన విజాత్యనుకరణ ఫలములు.

---

* "By their fruits you shall know them. The most crushing indictment of this (English) Education is the fact that it destroys, in the great majority of those upon whom it is inflicted, all capacity for the appreciation of Indian culture. Speak to the ordinary graduate of an Indian University, or a student from Ceylon, of the ideals of the Mahabharata—he will hasten to display his knowledge of Shakespeare, talk to him of religious philosophy—you find that he is an atheist of the crude type common in Europe a generation ago, and that not only has he no religion but he is as lacking in philosophy as the average Englishman; talk to him of Indian music—he will produce a gramophone or a harmonium, and inflict upon you one or both, talk to him of Indian dress or jewellery—he will tell you that they are uncivilised and barbaric; talk to him of Indian art—it is news to him that such a thing exists; ask him to translate for you a letter written in his own mother-tongue he does not know it. He is indeed a stranger in his own land."

NATIONAL IDEALISM.

పరకీయవిద్యవలన లాభముగలదేమో యాలోచింతము. చురుకుబుద్ధిగల యొకఁడు బి. ఏ. పరీక్షయందుఁ గృతార్థుఁడగుట కథమపక్షము పదునాలుగు సంవత్సరములు పట్టును. ఈ పదునాలుగుసంవత్సరముల విద్యాభ్యాసమునకై యెన్నివేలు వెచ్చింపవలయునో యెఱుఁగుదురా. అథమపక్షమున నెంతో మితవ్యయము చేయు బుద్ధిమంతుఁడగు విద్యార్థియు నాలుగైదువేల రూపాయలు వెచ్చింపవలయును. ఈలోపలఁ దైవగతులకుఁ బోక తప్పినను, పరీక్షయందుఁ గృతార్థుఁడు గాక పోయినను మఱియొకసంవత్సర మాతరగతియందే లంగరు వేయవలయును. ఈవిధముగఁ బట్టభద్రుఁడైనవాఁడు తాను వెచ్చించిన ధనమునకు నగువడ్డియైనను నానల సంపాదింపలేఁడు. ఆవలఁ గొన్నివేలు వెచ్చించి వక్కీలాయెనా యేమి లాభము, న్యాయవాదియను పేరుపెట్టుకొన్న యపార్థకానర్థకనామధేయుఁడు స్వాశ్రయముగోరి వచ్చినవారికి సర్వాంగక్షౌరము చేయును. ప్రభుత్వపుఁ గొలువులోఁ జేరెనా తాను గూలివాఁడను జ్ఞానముగాని లజ్జగాని లేక గర్వముచేఁ దలతిరిగి

"Our education has destroyed their love of their own literature, the quickening soul of a people, and their delight in their own arts and worst of all, their repose in their own traditional and national religion. It has disgusted them with their own homes—their parents, their sisters, their very wives. It has brought discontent into every family sofar as its baneful influences have reached."

SIR GEORGE BIRDWOOD.

యథాశక్తి వంచనలేక ప్రజలఁ బీడించును. ఈమాత్రపు నష్ట మైన మేలే. నాలు గింగ్లీషుముక్కలు రాఁగానే తాను సర్వజ్ఞుఁడ నను దురభిమానము వహించును. ఎట్టి సుజ్ఞానములేని యీ మూర్ఖునిఁ జూచి వాఁడు సర్వజ్ఞుఁ డయ్యెనని భ్రమించి వాని తల్లిదండ్రులు తమ జన్మములు సార్థకము లయ్యెనని మదించి వానిని నంగడిఁ బెట్టి వేలకు విక్రయింపఁ జొత్తురు. వీనిని గన్య కలు కలవారు కొనుటకు వత్తురు. బోయలు చచ్చినమృగముల మాంసమునే విక్రయింపఁగా నీబ్రాహ్మణోత్తములు జీవించినవరు లనే తమకొడుకులనే యమ్మి యెవ రెక్కువవేలము పాడుదురో వారికి విక్రయింతురు. ఈకారణముచేత నెందఱు తల్లిదండ్రులు తమ యాఁడుబిడ్డల వరులకై నరుగులై పోవుచున్నారో దేవు నకే యెఱుక. ఈవిద్య తమ బిడ్డలకు నేర్పుటకై యెందఱు తల్లిదండ్రులు భూములు పుట్రలు నిండ్లువాకిండ్లు సొమ్ములు నమ్మి బికారులైరో కదా. ఇంతయైనను బర్యవసానమేమి? ఈ యింగ్లీషునేర్చిన విద్యార్థి మాతృభాషయందు జాబుచదువ లేని యీ పండితుఁడు యింగ్లీషురాని తల్లిదండ్రులతో మా ట్లాడవలయుననిన నవమానము. వారియందు హేయబుద్ధి. వారు మూర్ఖులని వాని యభిమానము. చెన్నపురిలో రాజ కీయ కళాశాలయందలి విద్యార్థియొకఁడు సెలవుదినములలో స్వగ్రామమునకుఁ బోవఁడయ్యెను. ఏల పోలేదని యడుగ మా యమ్మకు నింగ్లీషురాదు, ఏమని యామెతో మాట్లాడుదును, ఇంటికిఁబోయినఁ జాఁపమీఁదఁ గూర్చుండవలయునని ప్రత్యు

త్తరము చెప్పెను. ఇట్టి కుమారరత్నమునకు నాడు భూములు పుత్ర లమ్మి ధనము పంపి చదువు చెప్పించుట. ఘనమా పసికి పసి పెండ్లానికిఁగూడఁ దల్లిదండ్రులు జతము లేని శానిసలగుట. లేదా యిల్లు వెడలిపోవుటయు

పాఠశాలలయందలి చదువు చదివి ప్రబుద్ధుఁడైనవాఁ డొక్కఁడైన నున్నాఁడేమో యెంచిచూడుఁడు. ప్రఖ్యాతికి వచ్చిన వారందఱు స్వకృషివలన వచ్చినవారేకాని పాఠశాలావిద్య వలనఁ గాదు. అచ్చటి యుపాధ్యాయులు నేర్పు విద్యవలనఁ గాదు. బాలురు చదువు పాఠములలో వ్యవహారోపయోగియైన భాషతప్ప మఱి యేదైన వానికిఁగాని లోకమునకుఁగాని యుపయోగపడునది కలదేమో యాలోచింపుఁడు. ఇంతయేల, విద్యానిమిత్తమై జ్ఞానమునిమిత్తమై పాఠశాలలయందుఁ జదువు వాఁ డొక్కఁడైనఁ గలఁడేమో వ్రేలువంచి లెక్కింపుఁడు. పాఠశాలలయందుఁ జదువు చదువువలన నెట్టి తెలివిగలుగునో తెలుపుటకై మూఁడునాలుగు దృష్టాంతముల నిచ్చెదను.

బి ఏ. తరగతియందుఁ జదువు నొక విద్యార్థి నే నాంధ్ర భారతము పాఠము చెప్పునపుడు "అయ్యా భారతగ్రంథకర్త యెవ్వఁడు? రాయదుర్గమున నరసయ్యగారా? వేఁకటకృష్ణమ నెట్టి అందు నున్నవారా?" యని యడిగెను. ఆగ్రంథ ముఖపత్రమున నీరెండు పేర్లును గలవు. ఈ నమ్మగాని సత్యమునకు సాక్షి యిప్పటి పీఠాపుర ప్రభువులే

ఎఫ్. ఏ. తరగతిలోఁ జదువు విద్యార్థి మొల్లరామాయణము చదువుచు నాస్తికకి వాలి యేమికావలయునని ప్రశ్నించెను.

హరిశ్చంద్రమహారాజునుగూర్చి వ్యాసము వ్రాయుమనిన నిరువదుగురు విద్యార్థులలోఁ బెక్కుర కావిషయమే తెలియక కథ చెప్పిన వ్రాసెదమనిరి. నాటకమాడఁగాఁ జూడలేదా? ఇంగ్లీషునందైనఁ జదువలేదా? యని నేనడుగఁగా, నవియన్ని యెవరు చదివిరి? ఆటకుఁబోయిన వేషములు పందాలు చూచితిమిగాని చరిత్ర మాదినుండి యంత్యముదాఁక నెవరు గమనించి జ్ఞప్తియందుంచుకొనిరి? ఇంట్లో మా తల్లిదండ్రులు చెప్పిరా? మా పాఠగ్రంథముల నెందైననున్నదా? యని యడిగిరి. ఆర్యకథానిధి ఆర్యచరిత్రరత్నావళులు పుట్టుట కిదియే మూలకారణము ఆనాఁటి నా పరితాపము భగవంతునకే యెఱుక. ఇప్పుడు సుప్రసిద్ధుఁడైన జాతీయవాది యొకఁడు 'గోపికయనఁగా నేది' యని తన్నుఁ బ్రశ్నించినట్టు రా-శ్రీ, ఆనంద, కే, కుమారస్వామిగారు "Art & Swadesi" అను గ్రంథమున వ్రాసియున్నారు.*

---

* "For to educated (as the victims of our universities of missionary and Nationalist Colleges are by grim irony called) they are unknown and often meaningless. A well educated Indian professional man once asked me 'what is a Sufi'? On other occasion a well-known nationalist enquired 'what is a Gopi?' 'What to think of an Indian people' when such are the products of an Indian education!

ఆర్యులారా! 4-వ భాగమునుండి దేశభాషగాని సంస్కృత భాషగాని చదువవలసిన పనిలేదని మీకందఱకుఁ దెలియును గదా. ఇంగ్లీషు మాత్రము బలవంతముగఁ జదువవలయును గాని మాతృభాష చదువవలసిన పనిలేదఁట. ఈవింత గా బానిసలదేశమందుఁ దప్ప నేదేశమందైనఁ గలదా? ఉండ సాధ్యపడఁగలదా? ఇట్లుండియు నీ నిర్మాతృకాక్షరకుక్షులు నుఁడీ విద్యావంతులని పెద్దమనుష్యులని తమలోఁదామే తలఁచుచు నుప్పొంగుచు మెడలమీఁదఁ దలలునిలువక యింగ్లీషు రానివారి నెట్టిపండితులైన నీచదృష్టిఁ జూచువారు.* ఈ

---

* దేహతత్త్వ మనస్తత్త్వములను బట్టియే కాక వయఃక్రమమనుసరించియు మన పూర్వులు విద్యకుఁ బ్రథమస్థాన మొసఁగిరి. రాజ్యాంతరంగికస్థితియు రాజ్యాంతరసంబంధమును బ్రజల యాదాయవ్యయస్థితికి సంబంధించి దానిపై నాధారపడి యుండును. ప్రజల యాదాయము బాగుగ నుండెనా తొలుతఁ జెప్పినవి రెండును నత్యున్నతస్థితియం దుండక తప్పదు. ప్రజాదాయము జనుల కట్టుపాటులపై నాధారపడి యుండును. ఈకట్టుపాటు చక్కని యేర్పాటుగలదియు స్థిరమై బలిష్ఠమై దినందినవిచ్ఛిత్తిఁబొందక సమయోచితముగ మార్పవలనుపడునదై యుండి జీవాత్మఁ డొక్కనిచే దేహమునందలి యన్ని యంగములు పాలింపఁబడునట్లు హితము శాశ్వతము నున్నతము నేకాభిప్రాయముగల ప్రభుత్వముచేఁ బాలింపఁబడుచుండవలయును. గాని పూర్వోత్తర సంబంధము లేని కార్యములు చేయు చంచలచిత్తుఁడైన వెఱ్ఱివానివలె క్షణక్షణ మనోవ్యాకులతలకు భీతులకు లోఁబడువారిచేతఁ గాని నీచోద్దేశముగల విషయకామదాసుల చేతఁ గాని పాలింపఁబడరాదు. అట్టి సదభిప్రాయములచేఁ బాలింపఁబడు జనసంఘమున నాదాయము వలసినంత సామగ్ర్యము శక్తి బలపరాక్రమములు

మహానుభావులు తమ గృహములయందుఁ బండితులచే సర్వము నేర్చుకొనుచు వానినే తప్పొప్పులుగఁ దలలు మొలలుమార్చి బహిరంగముగఁ బాఠశాలలయందు విద్యార్థులకో యుపన్యాసములందో చెప్పుచుఁ బైపెచ్చు పండితులు మూఢులని ఛాందసులని నిష్ప్రయోజకులని ఘోషించుచుందురు. దేశభాషాపరీక్షలయందు దేశభాషాపండితులు పనికిరారఁట. 'ఓ'కు నెన్ని వంకరలున్నవో యెఱుఁగని తాము పనికివత్తురఁట. ఇట్టివిధులు నిర్ణయించుకొనుచున్నారు. వీరింత పెద్దమనుష్యుల మనుకొనుచున్నను దెల్లవారు మూత్రపురీషములు విడుచుచోట వీరును విడుచుటకుఁగాని వారు కూర్చుండుచోటఁ గూర్చుండుటకుఁ

పూర్ణములై యుండును. ప్రజల కట్టుపాటనునది గృహస్థుల కుటుంబ జీవనస్థితిపై నాధారపడియుండును. కుటుంబములు న్యూనాధిక్యతలకుఁ బాలుపడక మితజనసంఖ్యగలవై యుండవలయును. ఉండువారు మనోబల దేహబలములుగలవారై పరంపరాగత కీర్తిప్రతిష్ఠలచే శోభిల్లువారై యైకమత్యముగలవారై యాత్మపూర్ణులై యుండవలయును. కుటుంబము లిట్టివైయుండిన జనసముదాయముల కట్టుపాటు పుష్టమై యుండును. కుటుంబము లిట్టివై యుండవలయుననిన నందలి ప్రతి జీవియు నిచటఁ జెప్పిన దేహమనోబలాదులు గలవాఁడై యుండవలయును. ప్రతిమనుష్యుఁ డిట్లుండుటకు జ్ఞానము ప్రచురమై యుండవలయును ప్రతిమనుష్యుఁడు జ్ఞానవంతుఁడగుటకు విద్యావంతుఁడు కావలయును. ఈవిధముగ నన్నివర్ణములవారు నన్నికుటుంబములవారు నందలి స్త్రీపురుషులందఱు వారివారి వర్ణాశ్రమోచితవిద్య చక్కఁగ నేర్చి యుండవలయును. ఇది మన పూర్వుల విధానము. కావుననే మనువు విద్యకు గార్హస్థ్యనిబంధనములకు నెక్కువ ప్రాశస్త్యము ప్రాముఖ్యమునొసఁగెను.

గాని వీరికి యోగ్యతలేదని భూసురశేఖరులుఘుట్టములు చాటుచున్నవి అవి సూచియైనఁ దమ హీనస్థితికి నేల నగునో?

ఇతరభాషల నెన్నైనను నేర్వవచ్చునుగాని మాతృభాషల విసర్జించు నీచులు కృతఘ్నులు మన దేశమందుఁ దప్ప మఱియొందును గానరారు. దీనివలననే మనవా రెంత యధోగతుల పాలైయున్నారో యెఱుఁగవచ్చును. భాషాజ్ఞానములేని మతాభిమానము స్థిరముగాదు. ఆ రెండునులేని దేశాభిమానము బూటకము. ఇసుకమీఁదఁ గట్టిన మేడ. కావున భాషాజ్ఞానము మూలము. మతజ్ఞానము స్కంధము. దేశాభిమానము శాఖలు.

ఆర్యులారా! ప్రజలకు రాజు తండ్రివంటివాఁడు. అట్టి యిప్పటిమనరాజు మనవిద్యయం దెంత యభిమానముంచినది యేయుద్దేశముతోఁ దమ భాష బలాత్కారముగ మనము పఠింప నిర్బంధించినది మీఁద వివరింపఁబడెను, ఉపవాస వ్రతము మంచిదని మన విద్యలకు మనకు నిత్యోపవాసవ్రతము తండ్రి లభింపఁజేసెను. ఇంతతోఁ బోయిన మేలే. క్రైస్తవ మతబోధకుఁడు మనకు సవతితల్లిప్రాయు, మన విద్యలను విష మిచ్చి చంపవలయుననియే యతని యుద్దేశము. ఉత్తానపాదుఁడు సురుచిపక్షమే కాని సునీతిపక్షము కాఁడుగదా. ఈ బోధకుఁ డసత్యముచేతనో యిచ్చకములచేతనో నయముచేతనో భయముచేతనో ధనమిచ్చియో స్త్రీలనిచ్చియో తమకు హింసించియో మనల నెల్ల మతభ్రష్టులఁ జేయవలయుననియో

యుతని యేకోద్దేశము. పురుషుల నన్నివిధములఁ జెఱుపఁజూచిరి కాని తమకుఁ గూటికిలేని హీనజాతులకు లంచములిచ్చియు, మా మతములోఁ జేరిన మీకు మంచి కూడుగుడ్డ యిచ్చెదమనియు, మాలో జాతిమతభేదములు లేక యందఱు సమానులుగా నుండవచ్చుననియుఁ, జెప్పఁగా వారిమాటలకు మోసపోయి కొందఱు వారిలోఁ గలసిరి. ఈదేశములోఁ గఱవులేక దారిద్ర్యము విస్తరింపకుండిన నెవ్వఁడును గ్రైస్తవుఁడై యుండఁడు. కామదాసుఁడు మాత్రమే చెడియుండును. వీరు పాఠశాలలు నౌషధశాలలు లోనగునవి యేర్పఱుచుట యీ యుద్దేశముతోనే కాని మనయందు దయచేతఁ గాదు. పురుషవిషయమునఁ బ్రయత్నములు వ్యర్థములు కాఁగా నిప్పుడొకతరములో స్త్రీలను భ్రష్టురాండ్రఁ జేసితిమా యుత్తమజాతులవారును భ్రష్టులగుదురని యీవిషయమున వారు ప్రబలప్రయత్నములు చేయుచున్నారు. బుద్ధిలేనివారు తమ పుత్త్రులను బుత్త్రికలను వారి పాఠశాలలకే పంపుచున్నారు. వారు చెడినప్పుడేడ్చుచున్నారు.

క్రైస్తవమతబోధకులకంటె మనస్సెఱింగి యసత్యమాడువారు లోకమున మఱియెవ్వరు లేరు. (రాక్షసులందుఁ బ్రహ్లాద విభీషణులవలె వీరియందు వేయింటి కొకరిద్దఱు సత్ప్రవర్తనము సత్యవాదము గలవా రెండేని గలరు. కావున నట్టివారికి నిది యన్వయింపరాదు.) దృష్టాంతముగ వీరు వ్రాసిన వ్రాఁతలు కొన్ని చెప్పెదను. ఒక కుటుంబములో నెవఁడైనఁ గ్రీస్తుమత

ములోఁ జేరవలయునని యుద్దేశించెనా తక్కినవా రతనికి విషముఁ బెట్టి చంపుదురఁట. శిల్పులను మనము లంజకొడుకులని కాల్చి వాఁతలు వేయుదుమఁట. బ్రాహ్మణులు వడ్రంగులను కమసలవారిని గోపించి శపింతురఁట. ఇట్టిదేశములో శిల్పమెట్లు వృద్ధికాఁగలదు? హిందువులయందును బౌద్ధులయందును మహమ్మదీయులయందును గ్రైస్తవులయందుండు దానధర్మగుణములు లేవఁట. కావుననే మనదేశమున నౌషధశాలలు, అనాథశరణాలయములు, కుష్ఠరోగులకు గ్రుడ్డి చెవిటి మూఁగవారలకు శాలలు లేవఁట. వీనికై ద్రవ్యము వెచ్చపెట్టమఁట.*

* "The Hindu Christian (sic) who is going to disgrace his family once for all by breaking caste through baptism, will be quietly poisoned by his nearest relative to avert such a catastrophe." Heathenism as a Social Influence by Mrs. Ashley Carus Wilson. 'India's Women and China's Daughters' January 1907, Page 2.

The civil architect is branded as a bastard. The carpenter and the goldsmith are accursed, because the Brahmans choose to take umbrage at them. How could the arts flourish in such a society."

The Fruits of Hinduism.

"It should be borne in mind that the mighty systems of paganisn in India, whether Hindu, Buddhist, or Muhammadan, are alike destitute of all those fruits of Christianity which we term charitable, philanthrophic,

వివేకానందస్వాములవారి శిష్యురాలైన సోదరి నివేదిత యనునామె యొక్క క్రైస్తవోపన్యాసమున నీ దోషములు మన యం దారోపింపఁబడఁగా తాను వినినట్లు చెప్పెను:—

౧. హిందూస్త్రీలు పైపైన గౌరవింపఁబడుచున్నట్లు కానవచ్చుచున్నారుగాని వారికి నిజమైన గౌరవము లేదు.

౨. హిందూస్త్రీ లజ్ఞానాంధకారములో బుద్ధిపూర్వకముగఁ ద్రోయఁబడియున్నారు.

3. హిందూస్త్రీలకు భర్తమూలమునఁ దప్ప స్వర్గమున నిలువ నెడము లేదు.

౪. స్త్రీలకు వేదోక్తసంస్కారములు లేవు.

౫. సాధారణముగ నందఱు స్త్రీలవిషయమునఁ బురుషు లసహ్యములైన స్త్రీనిందాత్మక పద్యములనే వ్రాసియున్నారు.

౬. కూఁతురు పుట్టిన నింటివా రేడ్తురు.

౭. కొడుకులు పుట్టవలయునను తల్లిచింత భయంకరమై యుండును. కొడుకులు కలిగిననే దాని భార్యాత్వము దక్కించుకొనును.

౮. స్త్రీశిశుహత్య హిందూదేశమున సర్వసాధారణము.

---

benevolent. Where are the hospitals, dispensaries, orphanages, asylums for the leper, the blind, the deaf and the mute? They have no place in the heathen economy"—Lux Christi by Caroline Atwater Wilson. Page 211.

౯. తమ యాఁడుబిడ్డలకు వివాహము చేయలేని తల్లిదం డ్రులు దానికి మాఱుగా వారిని లంజలుగానుండ దేవదాసులఁ జేయుదురు.

౧౦. హిందూవివాహకర్మములు నోరఁజెప్పరానంతటి యశ్లీలములు.

౧౧. పతిలేని హిందూస్త్రీ బ్రతికెడి నిర్భాగ్యము నింద్యము నగు బ్రతుకు చూచినయెడల దానికంటె దగ్ధమైచచ్చుట మేలు.

౧౯. హిందూ విధవ లందఱు సాధారణముగ సర్వదా దుర్వృత్తియం దుండువారే.

ఇవిగాక మనయందు వా రారోపించు దోషములు:—

గ్రామదేవతల యెదుట పశుహింస చేయుదుమఁట.

బ్రాహ్మలను బూజింతుమఁట.

మన భాషాగ్రంథములు బంహుబూతులఁట.

కృష్ణచరిత్రము బాలురను నీతిబాహ్యులఁ జేయునఁట.

మన యుడుపులు సిగ్గుమాలినవఁట.

మన వర్ణాశ్రమధర్మములు భయంకరములఁట.

ప్రజలకై స్వార్థత్యాగము చేసినవాఁడు మనలో లేఁడఁట.

కర్త యాకాశమువలె నిత్యమనుటకంటె బుద్ధిమాలిన మాట వేఱొకటి లేదఁట.

హిందూమతములో నీతిబోధించుపద్ధతియే లేదఁట.

మనవిషయమై యిట్టి నీచాభిప్రాయములు గలవారివొద్ద

విద్యనేర్చుకొనుటకై తమ బిడ్డలను బంపువారికంటెఁ దెలివి మాలినవా రెవ్వరు?

ఈ క్రైస్తవమతబోధకుల గుణసంపత్తినిగుఱించి లాలా హార్దయాల్ గారి వ్యాసమునుండి కొంత యనువదించుచున్నాను.

"The missionary is the representative of a society, a polity, a social system, a religion and a code of morality which are totally different rom our own. He comes as a belligerent and attacks our time-honoured customs and institutions, our sacred literature and traditions, our historical memories and associations. He wishes to give us a new name, a new place of worshi, a new set of social laws. He has declared war to the knife against every thing Hindu. He hates all that we hold dear. Our religion is to him a foolish superstition; our customs are the relic of barbarism; our fore-fathers are to him black heathens condemned to burn with fires of hell for ever. He wishes to destroy our society, history and civilisation. Our Shastras, Darsanas, and Vedas are for him so much waste pa er. He regards them as monstrous machines devise by misguided priests to prepare millions for damnatiom in the next world. He condemns our manners, poohpoohs our holy love, laughs at our heroes and heroines and paints us as black as the devil to the whole civilised world. He is the great enemy of the Hindu eople—the Principle of Anti-Hinduism Incarnate—the Ravana of to-day who hates all that we cherish, despises all that we revere, all that we are prepared to defend with our very lives ... ..."

"He looks forward to the time when the Smritis shall be unknown to the descendants of present day Hindus, and the Rama Lila shall have become a meaningless word in their ears. He shall cover India with acres of burial grounds; cremation is anathma to him. He is the arch enemy who appears in many guises, the great foe of whatever bears the name of Hindu, the ever watchful, ever active, irreconcilable Destroyer of the work of the Rishis and Maha Rishis, of that marvel of moral, intellectual and civil achievement which is known as Hindu civilisation. Let us labour under no delusions on the point. You may forget your own name; you may forget your mother. But do not for a moment forget the great, all important, outstanding fact that the missionary is the most dreadful adversary you have to meet ... ... the greatest enemy of Dharma and Hindu national life in the present age."

"The Rev. Fathers, Jesuits, Franciscons, Stranger Mission, and other corporations, unite with touching harmony in India to accomplish a work of vandalism, which it is right to denounce as well to the learned world as the Orientalists."

"Every manuscript, every sanskrit work that falls into their hands, is immediately condemned and consigned to the flames. Needless to say that the choice of these gentlemen always falls from preference upon those of highest antiquity and whose authenticity may appear incontestable.

What is the object of this act of intolerance and folly?

Is it to preserve the few Christians of India from reading these works?

No! I affirm that not one of their adepts, who are alwa :s of the lowest class, is capable of understanding the o d sacred language of India which to-day is only studied by learned brahmins.

Well then! the answer which would not be given is very simple *viz.*, they destory the books because they fear it and that they may not hereafter have to encounter t.

Oh! they well know, and especially the Jesuits, the value of the works they destroy. Every new arrival receives a formal order, so to dispose of all that may fall into his hands. Happily the brahmins do not open to them the secret stores of their immense literary wealth, philosophic and religious.

Thus destructive mania has borne its fruits and it is exceedingly difficult, without extraordinary intimacy, to induce a brahmin to permit examination of the sacred works of his pagoda.

What wonder? for two centuries has this stupid and barbarous destruction continued and Hindoos are warned to be suspicious."

Hindu origin of the Christian idea,
Chapter III.
'Bible in India' by M. Jacolliott.

శ్రీరామాయనమః.

ఆర్యవిద్యోపన్యాసము.

రెండవ భాగము.

ఆర్యవిద్యాశిక్షాపద్ధతి.

ఇప్పుడు ప్రబలియుండు నవిద్యావ్యాధికి జాతీయవిద్యయే దివ్యౌషధ మని మీఁదఁ బేర్కొనఁబడెను. ఈ దివ్యౌషధము ను బ్రయోగించువిధమును నాలోచింతము. ఈ విద్య మనకు నూతనముగాదు. మన పూర్వు లభ్యసించినదే. దాని వలన వారెంత ప్రసిద్ధులై యుండిరో యదియు వివరింపఁబడెను గదా. కావున జాతీయవిద్య పునఃప్రతిష్ఠ చేయుటకుముందు వా రేవిద్యలను నేర్చిరి? వారి శిక్షాపద్ధతు లెవ్వి? అని విచారించి యవి యీకాలమున ననుసరింప సాధ్యమా? మార్పులేవైన వలసియుండునా? అనియు నాలోచింపవలయును.

శ్లో. షడంగమిశ్రితా వేదా, ధర్మశాస్త్రం పురాణకమ్
మీమాంసా తర్క మపిచ, ఏతావిద్యా చతుర్దశ.

ఈ పదునాలుగింటికి నాయుర్వేదము ధనుర్వేదము నీతి శాస్త్రము నర్థశాస్త్రముఁ జేర్చి యష్టాదశవిద్యలని కొంద ఱనిరి.

దీనివలన నేర్పడునది యేమన:— ౪ వేదములు శిక్ష, వ్యాకరణము, ఛందస్సు, నిరుక్తము, జ్యోతిషము, కల్పము, ధర్మశాస్త్రము, పురాణము, మీమాంస, తర్కము, ధనుర్వేదము, నీతిశాస్త్రము, అర్థశాస్త్రము, ఆయుర్వేదము, గానవిద్య, కృషి వాణిజ్యపశుపాలనాదికము, శిల్పము లోనైన యన్నియు విద్య లని యేర్పడుచున్నవి.

అందు వారివారి వర్ణాశ్రమమునుబట్టి వారువారు వారికిఁ గావలసిన విద్యల నేర్చుచుండిరి.

ఎవ్వ రేవిద్య నేర్చినను బురుషార్థములను గోరియే నేర్చుచుండిరి.

ధర్మార్థ కామ మోక్షములు నాలుగు పురుషార్థములు. అందు మొదటి మూఁడు త్రివర్గమనఁబడును. ఇది యైహిక సుఖమును స్వర్గఫలమును నొసఁగుచుఁ గ్రమముగ నాల్గవదానికి హేతువగును. మొదటి మూఁటిమీఁద నిష్టము లేనివారు నాల్గవదానికై యత్నించుచుందురు. ఎవ్వ రేపురుషార్థమునకై యత్నించినను మొట్టమొదటిదైన ధర్మమును విడువరాదు. "జ్యేష్ఠభ్రాత్రవమానేన త్రయఃకుప్యంతి సోదరాః" యనట్లు జ్యేష్ఠభ్రాతయగు ధర్మమును నవమానపఱిచినవాని విషయమునఁ దక్కిన మువ్వురు తమ్ములు కోపింతురు. కావున

శ్లో. న జాతు కామా న్న భయా న్న లోభా
ధర్మం త్యజే జ్జీవితస్యాపి హేతోః ।

నిత్యో ధర్మః సుఖదుఃఖే త్వనిత్యే
జీవో నిత్యో హేతురస్య త్వనిత్యః ॥

కామముచేఁగాని భయముచేఁగాని ధనాశచేఁగాని తుదకు ప్రాణమునిలుపుకొనవలెనను యాశచేఁగాని యొకప్పుడైన ధర్మమును విడువరాదు. ఏలన ధర్మము నిత్యము. సుఖదుఃఖము లనిత్యములు. జీవుఁడు నిత్యుఁడు. దానికిఁ గారణభూతమైన దనిత్యము.

ధర్మమే సేవ్యమని రాముఁడు లక్ష్మణున కిట్లు బోధించెను.

ఉ. ధర్మపథంబు పోకండె తనుఁ దప్పక కొల్చెడి వానికెప్పుడున్
ధర్మము నర్థకామములఁ దప్పక కూర్చు నిజం బదెట్లనన్
ధర్మిణియైనభార్య గడుధర్మముఁ గూరుచుఁ, బ్రేమఁ గామమున్
శర్మముఁ గూర్చు, నర్థమును సత్సుతుమూలముగాఁగఁ గూర్చెడున్.

చం. కలుగదొ ధర్మ మర్థమును గామము దేనను దాని నెవ్వఁడేన్
జలుపఁగఁ బూనరా దెటుఁ బ్రశస్తపుధర్మము గల్గు దానినే
చలుపఁగనౌ, ననేకులకు శాత్రవుఁడౌను ధనైకకామి, కే
వలమును గామసక్తుఁడు ధ్రువంబుగ నింద్యుఁడు సుమ్ము తమ్ముఁడా.

ఈవిధముగ ధర్మము సర్వశ్రేయమని మన పెద్దలు పిన్నవాండ్రకు శైశవప్రభృతి నేర్పుచుండిరి.

విద్య కధికారు లెవ్వరు?

కొందఱు పూర్వకాలమున బ్రాహ్మణులుమాత్రమే విద్యలు నేర్చి తక్కిన స్త్రీశూద్రాదుల నవిద్యయందు ముంచియుండిరని వాపోయెదరుగాని యది యున్మత్త ప్రలాపము.

కం. పోఁడిమిగల తత్పురమున, లేఁడుఖలుఁడు గుప్తకామి లేఁడు, చదువులన్
వాఁడిమి మీఱనిపురుషుఁడు, లేఁడటనాస్తికుఁడు నెంచు లేఁడు వెదకినన్.

అని రామాయణమునఁ గలదు. సీత, దమయంతి, చంద్రమతి, సావిత్రి, గార్గి, యనసూయ, సులభ లోనగు వేనవేలు స్త్రీలు విద్యావివేకహీనలై యుండిరా? విదుర ధర్మవ్యాధ సూత సుమంత్రాద్యష్టక హనుమదాదులు విద్యాహీనులా? యజుర్వేదమందును, మనుస్మృతియందును, నాలుగువర్ణముల వారు విద్యాభ్యాసమున కధికారులేయని చెప్పఁబడెను. ఛాందోగ్యమం దొకరాజు ఋషులతోఁ దన రాష్ట్రమున నందఱు విద్యావంతులేయని చెప్పెను. సత్యకాము చరిత్రము బ్రాహ్మణేతరులును బ్రహ్మవిద్యాధికారులనియే తెలుపుచున్నది. శంకరాచార్యులవారితోను, విశ్వామిత్రునితోను నధ్యాత్మవాదమొనర్చినవారు చండాలురు కారా?

శ్లో. అంత్యజా అపి యే భక్తా నామజ్ఞానాధికారిణః.
స్త్రీశూద్రబ్రహ్మబంధూనాం తంత్రజ్ఞానేధికారితా॥

వ్యాససంహిత.

అను ప్రమాణమువలన భక్తిశ్రద్ధగలవారందఱు బ్రహ్మవిద్యకుఁ గూడ నధికారులైయుండ నిఁక లౌకికవిద్యకా యధికారులు గాకుందురు? వ్యాసమహర్షి తా నెవ్వరినిమిత్తమై భారతము రచించితినని చెప్పెను? కావున విద్య కొందఱకుఁ బూర్వకాలమున నిషేధింపఁబడినదనుట కజ్ఞానమే కారణము.

ప్రథమపాఠశాల - తల్లిగర్భము.

పూర్వుల యభిప్రాయమున దేహికిఁ బ్రథమపాఠశాల తల్లిగర్భము. బిడ్డకు దైహిక మానసిక గుణములు స్వభావములు దీర్ఘాయువు బలము ఆకారము చూపులు తెలివితేటలు లోనైనవి తల్లిదండ్రులవే లభించును. జీవుఁడు గర్భమునఁ బ్రవేశించు సమయంబునఁ దల్లిదండ్రుల కాయిక మానసిక వ్యాపారములెట్లుండునో వానినే గర్భస్థశిశువు గ్రహించును. ఇవి మనస్సునందుంచుకొనియే గర్భిణీస్త్రీ లేయాహారము తినవలయు నెట్టి చింతగలవారై యుండవలయు భర్తలు వారివిషయమున నెట్లు వర్తింపవలయు నివియెల్లఁ బూర్వఋషులు శాసించిరి. ఈ క్రమము గర్భిణీహితచర్యయందును బతిహితచర్యయందును వివరింపఁబడెను గాన నిందు మరల వివరించు టనావశ్యకము. తల్లిగర్భమున నుండఁగనే శిశువు విద్యను గ్రహించుననుటకుఁ బ్రహ్లాద చ్యవనాభిమన్యాదులే సాక్షులు. ఈ ప్రథమపాఠశాల యందుఁ బ్రథమగురువులు జననీజనకులు. అందు ముఖ్యోపాధ్యాయి తల్లి. కావున శిశువు జ్ఞానియు విద్యావంతుఁడు గుణవంతుఁడుగ నుండవలయుననినఁ దల్లిదండ్రు లట్టివారై గర్భధారణ కాలమందును శిశుపోషణ కాలమందును మిగుల హెచ్చరికగలిగి వర్తింపవలయును. వీరి నోర నేమి వచ్చునో యవియే శిశువులు గ్రహించి వానివిషయముననే ప్రయోగింతురు. ఈ శైశవమున శిశుబోధ యిట్లు చేయవలయునని

ఋషులు వ్రాసియున్నారు. శిశువులకు నానావిధముల రంగులుగల పుష్పములు పూలుకాయలు లోనగువానితో నిండిన పచ్చని యాకులు, సెలయేళ్లు, ప్రకాశించు వన్నెగలపక్షులు, శ్రావ్యముగఁ బాడు పక్షులు, మినుక్కుమినుక్కుమని మెఱయు నక్షత్రములు, ప్రసన్నచంద్రబింబము, సుఖోష్ణకరుఁడైన సూర్యుని బింబములోనగునన్నియుఁ జూపనగును. శిశువులయందుదయించు భావముల నణఁపరాదు. అట్లుచేసినయెడల వారి బుద్ధి మొద్దుబాఱును గావునఁ దల్లిదండ్రులు బిడ్డలను దోఁటలలోనికిఁ దోఁపులలోనికి మంచి చల్లని గాలివీచు నారుబయళ్లకుఁ దీసికొనిపోయి గాలి చక్కఁగా సుఖముగాఁ బీల్చునట్లు ప్రకృతి చిత్రములు చూచునట్లు చేయవలయును.

అన్నప్రాశనమైనతరువాత జీర్ణశక్తి యెఱిఁగి కాయధాన్యములతో ఫలములతో వారి కాహారము కల్పింపవలయును. వీరికిఁ జేయుపాకము మిక్కిలి శుద్ధముగా నుండవలయును. శుచిత్వమం దెక్కువ దృష్టి యుంచవలయును. మాటలాడఁ బ్రారంభింపఁగానే ప్రతివర్ణము స్పష్టోచ్చారణముతో నుత్పత్తిస్థానమెఱిఁగి వారియెదుటఁ దల్లిదండ్రు లుచ్చరింపవలయును. ముద్దుచేత నపశబ్దములు నస్పష్టోచ్చారణములు వారియెదుటఁ జెప్పరాదు. నత్తిమొదలైనవి రాకుండఁ దొలుతనే కాపాడవలయును. నీతిమతాచారముల బోధించు కథలు వారికిఁ దెలుపుచుండవలయును. ఈ కథలవలన వారికి విద్యయం దభి

లాప పెద్దలయందు భక్తి యంకురింపఁ జేయవలయును. ఈవిధ ముగ ౬-౭ సంవత్సరములు తల్లిదండ్రులు బిడ్డలమనస్సున నాటఁజేసినవాని నావలఁ బోలఁగఁజేయుట దుష్కరము.

ద్వితీయపాఠశాల--యుయ్యాల.

"శిశుర్వేత్తి పశుర్వేత్తి, వేత్తి గానరసం ఫణి" యన్నట్లు గానము శిశువుల మనస్సుల నాకర్షించును. కావునఁ దల్లిగానమును సాధనముగాఁ గొని సద్విషయములు శిశువు మనస్సున కెక్కఁజేయవలయును. కావుననే పూర్వస్త్రీలును నిప్పటికిని బాశ్చాత్యనాగరకతా విషదూషితచిత్తలుకాని పుణ్యస్త్రీలును నీతినిగుఱించియో భగవంతునిగుఱించియో తెలుపుపాటలనే శిశువులకుఁ బాడుదురు. గానసౌందర్యమెట్లు వీనులు గ్రహించునో యట్లు కన్నులు రూపసౌందర్యమును గ్రహించును గావున సుందరపదార్థములను శిశువులుపరుండు తొట్లె చక్కికిఁ గట్టుదురు. భావసౌందర్యమును మనస్సు గ్రహించును గావున మంచి భావములుగలపాటనే శిశువులయొద్దఁ జెప్పవలయును. మనమేమి చెప్పిన నేమిచేసిన వీరికేమి తెలియునని తలఁచుట గొప్ప పొరపాటు. ఇట్టి తల్లిదండ్రులు శిశువుల పూర్వపుణ్యవశమున లభింతురు. ఈ కారణముచేతనే తల్లిదండ్రులయందు గురుశబ్దము వర్తించుచున్నది. ఈ హేతువుచేతనే శ్రీరామచంద్రమూర్తి వసిష్ఠునితో నీకంటె నాకుఁ దల్లిదండ్రులే శ్రేష్ఠులని చెప్పెను. తమ రక్షణమందుంచిన జీవిని సన్మార్గమందుఁ బ్రవ

ర్తింపఁ జేయు శక్తి తమయందుండియు నట్లు చేయక యుపేక్షించి రేని లేక పాపమార్గమందుఁ బ్రవర్తింపఁ జేసిరేని వా రెట్టి నరకముల పాలగుదురో కదా. కావున నీకాలమునఁ దల్లిదండ్రులు ప్రథమశిక్ష కష్టాలు. బిడ్డలను సన్మార్గమందుఁ బ్రవర్తింపఁ జేయ వలయునను తలంపులేక మిథునకర్మమందుఁ బ్రసక్తులై బిడ్డలఁ గనుదురేని పశువులకు మనుష్యులకు నేమి భేదము?

మూఁడవపాఠశాల—వీథిబడి.

ఈకాలమున వేలువేలు లక్షలులక్షలు వ్యయపఱిచి వ్యర్థపఱిచి కట్టిన సౌధంబులందుఁగాని పాఠశాల లుంచుట లేదు. ఈ పాఠశాలలను జూచినఁ దళుకు బెళుకు చేసికొని వన్నెవిసన కత్తెలవలెఁ దిరుగు పుచ్చినలంజలు స్మృతికి వచ్చుచుందురు. లో లొటారము బయల బుటారము. పూర్వపుఁ బాఠశాలలు వృక్షమూలములో గుడిసెలో నై యుండెను. సూతుఁడు పురాణము చెప్పినది మహర్షులు వినినది చెట్లక్రిందఁ గూర్చుండియే కదా. పామఱ్ఱిక్రీనీడఁ గూర్చుండికదా శివుఁడు మహర్షులకుఁ దత్త్వము పదేశించెను. కృష్ణుఁడు రాముఁడు లోనగువా రేహర్మ్యముల విద్య నేర్చిరి. ఇంతియగాక విద్యార్థులకు నందములు విశేషధనైకసాధ్యములునగు నుడుపు లేమిటికో బోధపడుట లేదు. “సుఖసంగతుఁడై విద్యకుఁ బరుషవ్రతుఁడై యంగనకు నాసపడరా రెండుఁన్” అని సుఖము మరగినవానికి విద్య యెట్లు లభించును? కట్టుకొన నొకటి కప్పుకొన నొకటి, రెండువస్త్రము

ఉండిరిఁ జాలదా? ఇప్పటి పరకీయవస్త్రములు చొక్కాలమీఁదఁ జొక్కాలు గుండీలమీఁదఁ గుండీలు మెడపలుపులు మేజోళ్లు కఫ్స్త్రెత్తులు వీనికెంత ధననష్టమో యీధనమంతయు నెవరు తినిపోవుచున్నారో యాలోచించువారును లేరు.

మఱియును బుస్తకముల విషయము దలంచిన దుఃఖమగుచున్నది. ఇప్పుడు ప్రతితరగతియందును బ్రతిసంవత్సరము పుస్తకములు మాఱుచునే యుండును. ఈపుస్తకముల ధనములో విశేషలాభ మెవరు తినిపోవుచున్నారో. మంచి పుస్తకముల నాలుగైను చదివిన నెంత విద్యాజ్ఞానము సంపాదింపరాదు? చచ్చుపుస్తకములు వేయి చదివిన నేమిలాభము? పూర్వకాలమున విద్యార్థుల వేషములందుఁగాని పుస్తకసంఖ్యయందుఁగాని యుపాధ్యాయులు దృష్టియుంచినవారు గారు. పూర్వకాలపు టుపాధ్యాయులు తల్లిదండ్రులచేఁ దమ కప్పగింపఁబడిన పిల్లవాండ్రు విద్యావంతులు గుణవంతులు నెట్లగుదురా యని మాత్రమే యాలోచించుచుండిరి. వీఁడు ఫలానిగురువు శిష్యుఁడని చెప్పినచో వాఁడు చెప్పినది వేదవాక్యముగా గ్రహింపఁబడవలయుననియే గురువునభిలాష. శిష్యుఁడు చెడుకార్యములు చేసిన గురువునకుఁ దలవంపులు. ఇప్పటి పెక్కు రుపాధ్యాయులకో చదువెట్లు నాశనమైపోనీ పిల్లవాండ్రెట్లు పాడైపోనీ ౩౦ దినము లగునా జీతమెప్పుడు చేతిలోఁబడునా యనిమాత్రమే. దృష్టి. పూర్వము భృతకోపాధ్యాయులు నింద్యులు. కూలికిఁ జదువుచెప్పువాఁ డపాంక్తేయుఁడు.

గురూపాధ్యాయులు.

పూర్వకాలమున విద్య నేర్పువారు రెండు తెగలు. కల్పము తోడ వేదములు రహస్యములు తెలుపువా రాచార్యులు. వేదములలోఁ గొంతభాగము నంగములను జీవనార్థమై బోధించువా రుపాధ్యాయులు. "ఆచినోతిహి శాస్త్రార్థా, నాచారేస్థాపయత్యపి, స్వయమాచరతే యస్మా, త్తస్మాదాచార్య ఉచ్యతే" శాస్త్రముల యర్థంబు గ్రహించి తా ననుష్ఠించుచు నితరుల ననుష్ఠింపఁ జేయువాఁ డాచార్యుఁడు.

శిష్యులకు విద్య నేర్పువారు "జ్ఞాననిధిగా నుండవలయు" వారివారి యోగక్షేమములందు వారివారి తల్లిదండ్రులకంటెఁ దాను దక్కువ గమనించువాఁడు కాఁడని శిష్యులకు మనస్సునఁ దోఁపఁ జేయవలయును. తాను బవిత్రము నిండారహితము నగునట్లు జీవించుచు శిష్యులు సత్యమెఱుంగుటయుం దాసక్తి గలవారని భావింపవలయును. అత్యుష్ణుండు కారాదు. ప్రియాతిథివలె సంతోషయుక్తుఁడై యుల్లాసముగా నుండవలయును. దినకృత్యములు చక్కఁగ నెఱవేర్చువాఁడై యుండవలయు. ఇట్టివారే తమ్మాశ్రయించినవారికి జ్ఞానముఁ గలిగింప సమర్థులు."

(ఋగ్వేదము 1.53, 1.)

"సర్వశక్తియును సూర్యునివలెఁ బ్రతివిషయము మున్నదు న్నట్టు తెలుపుచు శిక్షచేతను నభ్యాసముచేతను శిష్యులయందు దాఁగియుండు శక్తులను వెలుపలికిఁ దీయువాఁడుగా నుండన

లయు. మాన్యచరిత్రుఁడై సుదర్శనుఁడై సత్యవాదియు విశ్వాసార్హుఁడై స్మృతిబలము గలిగి సుఖాత్ముఁడై యుండవలయు."

(ఋగ్వేదము 1.63, 2.)

గురు వితరులమేలునకై జీవించు వీరునివలె ధీరుఁడై పతివ్రతవలె నిష్కళంకుండై యుండవలయు.

ఇవి గురువుల సామాన్యలక్షణములు—వీరు శిష్యునిఁ దన పుత్రునివలె భావింపవలయును. వాని యోగక్షేమములందు సదా దృష్టియుంచవలయును. శాస్త్రరహస్యములు దాఁపక చెప్పవలయును. ఆపత్కాలమందుఁ దప్ప వాని విద్యాభ్యాసమునకు విఘ్నముకలుగునట్లు స్వకార్యముల నతని నియమింపరాదు. శిష్యునికి విద్య నేర్పుటయం దెవఁ డుపేక్ష సేయునో వాఁడు గురువు కాఁడు. ఏయేశిష్యున కేది బాగో యది యెఱిఁగి తియ్యని శాంతవాక్యములతో నతని మనస్సునకు నొప్పికలుగకుండునట్లు బోధింపవలయును. తాను బాధపడుసమయమందైనను నితరులకు నొప్పికలుగ భాషింపరాదు. మనస్సుచేతఁ గాని కార్యములచేతఁగాని యితరులకుఁ గీడు కలిగింపరాదు. తన స్వర్గప్రాప్తికి హానికరముగావున నితరులు భయపడునట్లు పలుకరాదు.

ఇప్పుడు గురుపీఠము నలంకరించియుండువా రిట్టిగుణములు తమయందుఁ గలవేమో తమ్ము శోధించుకొందురుగాక.

పూర్వ మనేక బ్రాహ్మణులు తామే శిష్యుల కన్నదానము చేయుచు విద్య నేర్పుచుండిరి. ఇట్లు పదివేవురుశిష్యులకు నన్న

దానము విద్యాదానము చేయువాఁడు కులపతియని పిలువఁ బడుచుండెను. కణ్వ శౌనకాది మహర్షులు కులపతులు.

శ్లో. మునీనాం దశసాహస్రం, యోన్నదానాదిపోషణాత్
అధ్యాపయతి విప్రర్షి, రసౌ కులపతిః స్మృతః.

గురువు లి ట్లన్నదానము చేయ సమర్థులు కానప్పుడు శిష్యులే భిక్షాచర్యవలన సంపాదించిన యన్నములోఁ గొంత వారికిఁ బెట్టుచుండిరి.

శిష్యచర్య.

శిష్యులు గురువులను మిక్కిలి సన్మానింప వలయును. శిష్యులు ప్రతిదినము పాఠము లుపక్రమించునపుడు ముగించిన పిమ్మట గురువునకు నమస్కరింపవలయును. గురుశుశ్రూష చేయవలయును. గురువు సమీపించినపుడు లేచి నిలువవలయును. గురుపీఠము దేవపీఠమువలె భావింపవలయును గాని దానియందు శిష్యులు గూర్చుండరాదు.

భూమిని త్రవ్వి నీళ్లుతీయువానివలె శిష్యుఁడు ప్రశ్నలచేత గురువునందుండు జ్ఞానము తాను లభింపఁ జేసికొనవలయును. (దీనికిని నిప్పటి ˋ ade Easy Series, Full Notes లోనగు వానికి నెంతభేదమో చూడుఁడు. ఇప్పుడు సర్వము గుడ్డిపాఠము చేయుటతో బాలుర యాయువు చెల్లుచున్నది. ప్రశ్నలు వేయువాఁ డధికప్రసంగి యనఁబడును. ప్రశ్నలు వేయుట చేత బాలునిబుద్ధి వికాసమునొంది తెలియనిది తెలిసికొనవలయునని యుత్సాహము కలుగును.)

౬ విద్యార్థులు భిక్షాటనముచే జీవింపవలయునుగాని స్వయం
౭ ముగఁ బాకము చేసికొనరాదు. దీనికే మాధుకరవృత్తి యని పేరు. పుష్పమునకుఁ గీడుకలుగకుండునట్లు తుమ్మెద పూలలోని తేనె నెట్లు గ్రహించునో యట్లు బ్రహ్మచారులు గృహస్థులవలన నన్నము గ్రహింతురు. ఇది యిప్పటివారికి వికటమై కానిపించునుగాని దీనివలన నెంతో మేలుగలదు. ప్రతిశిష్యుఁడు తెచ్చిన యన్నమును గురువుచూచి వాని కెంతయన్న మీయవలయునో యంతమాత్రమే యిచ్చి తక్కినది తాను దీసికొనును. దీనివలన నిప్పటి విద్యార్థులవలెఁ బూర్వులు తిండిపోతులుగాక మితాహారులై దేహారోగ్యమును జక్కఁగఁ గాపాడుకొనఁ గలిగిరి. ఈభిక్షమైనను సదాచారసంపన్నుల యిండ్లయందు మాత్రమే భిక్షింపవలయునని గురువుచే శాసింపఁబడినవా రగుటచేత నెవరినడవడియందుఁ దమకు సందేహము తోఁచునో యాయింటికి నొక బ్రహ్మచారియైన భిక్షకుఁ బోకుండును. ఇరుగుపొరుగువారి యిండ్లకు బ్రహ్మచారులువచ్చి భిక్షము గొనిపోయి తనయింటికి రాకుండుటచే నాగృహమువారికిఁ జిన్నతనము దోఁచి తమ నడవడి సవరించుకొందురు. లేనియెడలఁ బదుగురిలో నవమానముగదా! ఏయింటికి బ్రహ్మచారి పోఁడో యాయింటివారు దురాచారులని చాటించినట్లేకదా యగు. ఈనియమముచేత బ్రహ్మచారులకుఁ బరిశుద్ధాన్నమే లభించుచుండెను. "ఆహారశుద్ధౌ సత్త్వశుద్ధిః సత్త్వశుద్ధౌ స్థిరాస్మృతి"

యున్నట్లు ఆహారశుద్ధివలన సత్త్వశుద్ధియు దానివలన మతిస్థైర్యము కలుగుచుండెను. ఇంతియు కాదు.

ఈ బ్రహ్మచారులు తమ జననీజనకుల యిండ్ల భిక్షింపరాదు. ఇతరుల యిండ్ల భిక్షవుట్టకే పోయినపుడే దూరబంధువుల యిండ్లకు, నక్కడను బుట్టనినాఁడు దగ్గరబంధువుల యిండ్లకుఁ బోవలయును. దీనివలన నెంతో మేలుగలదు. భిక్షము పెట్టు నధికారము స్త్రీలదే కావున బ్రహ్మచారులు "భవతి భిక్షాందేహి" అమ్మా భిక్షము పెట్టుమనియే యడుగుదురు. ఈ కుఱ్ఱవాండ్రను జూడఁగానే తమబాలు రెట్లో యెందు భిక్షాటనమునకై పోయిరో మనము వీరికిఁ బెట్టినఁగదా మనబాలుర కితరులు పెట్టుదురని తోఁచి తల్లులు వీరికి లేదనక యన్నము పెట్టుదురు. ఈవిధముగ గృహస్థులకుఁ దమబిడ్డలయం దెట్టి వాత్సల్యముగలవారై యుందురో యట్టివాత్సల్యము నె యితర బాలురయందును గలవారై యుందురు. దీనివలన గ్రామములోని యన్నికుటుంబములవా రన్యోన్యప్రీతిగలవారై వర్తింతురు. తల్లియింటికి భిక్షమునకుఁబోయిన మితిమించియైనఁ బెట్టును. రుచ్యములగు పదార్థములు చేసియైనఁ బెట్టును. రెండును జెడ్డవే. విద్యార్థులకు జిహ్వాచాపల్య ముండరాదు. ఎంతటి ధనికుల కుమారులైనను రాజాధిరాజ కుమారులైనను నీవిధముగ దారిద్ర్యముఁ నెఱుఁగవలసినవారే. బాల్యమున నిట్లు కష్టపడినవా రగుటచేఁ బెద్దవారైనపుడు వారితరుల

కష్టమును లెక్కింగి దానముధర్మముచేయుచు బీదలకు సాధులకుఁ దోడుపడుచుండిరి. సూర్యోదయమునకుముందే నిద్ర లేచుట స్నానసంధ్యాదివిధుల సకాలమున నెఱవేర్చుట లోనగువాని యందు చలవాటుపడినవారగుటఁ బెద్దవారైనపుడు వానిని జక్కఁగ నెఱవేర్చుచుండిరి.

గురువు ప్రతిశిష్యుని గుణాగుణములు కనిపెట్టి చక్కదిద్దుచుండెను. గురువులు శిష్యులకు విద్య నేర్పుటకుముందు కొన్ని గుణములు నేర్పుచుండిరి. వానిని బేర్కొనెదను.

౧. సాధుసాంగత్యము, ౨. సభ్యత్వము, 3. దేశాభిమానము, ౪. బ్రహ్మచర్యము, ౫. అహింస, ౬. సత్యము, ౭. అస్తేయము, ౮. అసంగ్రహము, ౯. సౌందర్యగ్రహణము, ౧౦. దేహారోగ్యము, ౧౧. దీర్ఘాయువు, ౧౨. దేహబలము, ౧3. తేజస్సు, ౧౪. పరోపకారము, ౧౫. దేహపారిశుద్ధ్యము, ౧౬. మనఃపారిశుద్ధ్యము, ౧౭. సాధువర్తనము, ౧౮. నీతి, ౧౯. పాకము, ౨౦. నిత్యకర్మానుష్ఠానము, ౨౧. ఆసననియతి. ౨౨. ప్రాణాయామము, ౨3. ప్రత్యాహారము, ౨౪. ధ్యానము, ౨౫. ధారణ, యీ లోనైనవి శిష్యులకు నేర్పఁబడుచుండెను.

సాధారణముగ గురువులు వానప్రస్థులగుటచేత నరణ్యములందే వీరి యాశ్రమము లుండుచువచ్చెను. శిష్యులు నందే వసించుచు భిక్షమునకుమాత్రము గ్రామములకుఁ బోవుచుండిరి. ఈ కారణముచేత వీరి మనస్సులు లోకవ్యవహారాసక్త

ములుగాక విద్యాసక్తములయియే యుండెను. శిష్యసమూహములో మెలఁగుచుండుటచేతఁ బరస్పర సాధుసాంగత్యముచేఁ గలుగు లాభములను బొందుచుండినవారైరి. గ్రామవాసులకేదైన నుపద్రవము గలిగినయెడల గురువు శిష్యులతోడ నచ్చటికేగి వారి యాపద మాన్పి తగుసహాయము చేయుచుండెను. ఈ విద్యాభ్యాసకాలమున బ్రహ్మచర్యవ్రత మత్యంతనిష్ఠతోఁ గాపాడుకొనఁబడుచుండెను. దీనివలనఁగలుగు లాభమింతయని చెప్ప సాధ్యపడదు. బ్రహ్మచర్య వ్రతనిష్ఠుఁడు మృత్యువునే జయించును. భీష్మాదుల చరిత్రములే దృష్టాంతములు. అధ్యయన సమయంబులందును నేవైన గృహకృత్యము లున్ననుదప్పఁ దక్కిన వేళల శిష్యు లేకాంతముగనుండి చదివినది మననము చేయ శాసింపఁబడుచుండిరి. గురువుల యావుల మేపునపుడును సమిధలు పత్రములు పుష్పము లేఱితెచ్చుటకై సంచరించునపుడు శిష్యులు తాము చదివినది మననముచేయుచుఁ బ్రకృతి పదార్థముల లక్షించి వానివలననే బ్రహ్మజ్ఞానము సంపాదించుచుండిరి. గురువుల యావులు మేపుసమయంబున వృషభముల వలనను, హంసలవలనను, గురువు నగ్నులవలనను సర్వము బ్రహ్మమను జ్ఞానము సంపాదించితినని సత్యకాముఁడు చెప్పెను.

బ్రహ్మచర్యము, కఠినవ్రతము, మాంసాహారము, ఎఱ్ఱిగడ్డలు తెల్లగడ్డలు కారపువస్తువులు లోనగు తామసాహారములును, నాటలు, పాటలు, జూదము, ప్రొద్దుపోని ముచ్చటలు

దేహసంస్కారములు, సౌఖ్యాపేక్షలు, స్త్రీల ననురాగదృష్టిఁ జూచుట, వారిని దాఁకుట, వారితో మాటలాడుట, పూలు పెట్టుకొనుట, గంధము పూసికొనుట, తాంబూల చర్వణము, పఱుపులు నిట్టివన్నియు నిషిద్ధములే. యోగాభ్యాసము ప్రతి దినము తప్పరాదు. బ్రహ్మచర్యవ్రతము నిట్లు పురుషు లధమపక్షము ౨౪ సంవత్సరములవఱకుఁ గన్యకలు ౧౬ సంవత్సరములవఱకు ననుష్ఠించుచుండిరి. ఈ వ్రతముచేత వీర్యనష్టి లేక యోజస్సు వృద్ధియై బ్రహ్మతేజస్సు ముఖమునఁ దాండవమాడుచుండెను.

బలాత్కార వీర్యస్ఖలన మింద్రియజయమునకు సాధనమను చండాలు రీకాలమునఁ గానవచ్చుచున్నారు. ఒక్క బ్రహ్మచర్య వ్రతమునుగుఱించియే యెంతో చెప్పఁదగియున్నది.

విద్యఁ జాలించి స్నాతకులై స్వగృహంబులకు గుర్వాజ్ఞఁగొని మరలిపోవు శిష్యు లీప్రకారము బోధింపఁబడుచుండిరి. స్నాతకవ్రతకాలములోఁ జెప్పఁబడు సూత్రములందే దంతములను జక్కఁగఁ గాపాడుకొనుము. నేత్రములను జక్కఁగఁ గాపాడుకొనుము. ఇంద్రియములను జక్కఁగఁ గాపాడుకొనుము. ఇంద్రియములను దుర్వ్యాపారమునఁ బోనీకుము. అని యిట్లు విధులు చెప్పఁబడుచున్నవి.

కడపట గురు విట్లు శిష్యుని బోధించును:—సత్యము జెప్పుము. ధర్మముఁ జరింపుము. అధ్యయనమునఁ బ్రమాదఁ

పడకుము. వంశచ్ఛేదము చేయకుము. సత్యమునుండి ప్రమాద పడకుము. ధర్మమునుండి ప్రమాదపడకుము. భూతినుండి ప్రమాద పడకుము. దేవపితృకార్యములం బ్రమాదపడకుము. తల్లిని దైవమువలెం జూడుము. తండ్రిని దైవమువలెం జూడుము. ఆచార్యుని దైవమువలెం జూడుము. అతిథిని దైవమువలెం జూడుము. నిర్దోష కార్యములే చేయుము. తక్కినవి చేయకుము. మంచి నడవడియందుమాత్రమే యుండుము. శ్రద్ధతో దానము సేయుము. అశ్రద్ధతో నీకుము. కలకొలంది నిమ్ము. బిడియముతో నిమ్ము. భయముతో నిమ్ము. జ్ఞానముగలిగి యిమ్ము. (తైత్తిరీయము.)

గురువున కప్పగించుటకుముందు తండ్రి తనపుత్రున కిట్లు బోధించును:—

నాయనా!

౧. ఈ దినము మొదలుకొని నీవు బ్రహ్మచారివి.

౨. దినదినము సంధ్యవార్చుట లోనగు దైవకృత్యముల నాచరింపుము. భగవంతుని ధ్యానింపుము. భోజనమునకుముం దాచమనింపుము.

౩. దుష్క్రియలు మాని ధర్మమున వర్తింపుము.

౪. పగట నిద్రింపకుము.

౫. వేదములను వేదాంగములను నుపాంగములను నాచార్యుతోడం బఠింపుము,

౬. వేదాధ్యయనము చేయుటకు ౧౨ సంవత్సరములు బ్రహ్మచర్య మవలంబింపుము.

౭. ధర్మానుష్ఠానమందుమాత్రమే యాచార్యునకు విధేయుఁడవై యుండుము,

౮. అసత్యము క్రోధము వదలుము

౯. స్త్రీలనుగుఱించి కామాసక్తి జింతింపకుము. అశ్లీలోక్తులు మాటలాడకుము. రాగముతోఁ దాఁకకుము. వారితో నాడకుము. కాముకదృష్టిఁ జూడకుము. కౌఁగిలింపకుము. వారితో నేకాంతముండకుము. సంభోగింపకుము. వీనిలో నేది చేసినను బ్రహ్మచర్యమునుండి భ్రష్టుఁడవగుదువు.

౧౦. మంచములపై మెత్తలమీఁదఁ బరుండకుము.

౧౧. గానము, నాటకము వాదిత్రము వదలుము. పరిమళపదార్థములను గాటుకను వదలుము.

౧౨. స్నానము, భోజనము, నిద్ర, సంచారము మితిమించి చేయకుము. పరనింద, అత్యాశ, లోభము, కామము, మోహము, భయము, శోకము వదలుము.

౧౩. నాలుగవ జామున నిద్రలెమ్ము. మలశుద్ధి గావించుకొని పండ్లుతోముకొని, స్నానముచేసి భగవత్ప్రార్థన గావింపుము. ఆయన యనుగ్రహముఁ గోరుము. యోగశాస్త్రము చెప్పున నాయన స్వభావగుణముల ధ్యానింపుము.

౧౪. క్షౌరము చేయించుకొనకుము.

౧౫. మాంసము భుజింపకుము. నేయి కలియని యాహారమును భుజింపకుము.

౧౭. సారాయములోనగు మత్తుపదార్థముల ననారోగ్య వస్తువులను గ్రహింపకుము.

౧౮. ఎద్దు, ఒంటె, ఏనుఁగు, గుఱ్ఱము పీనిపైఁ బయనము సేయకుము.

౧౯. నగరములలో నివసింపకుము గొడుఁగు, పాదరక్షలుపయోగింపకుము.

౧౯. అనావశ్యకముగ మర్మాంగముల స్పృశింపకుము. మిక్కిలి జాగ్రత్తతో వీర్యము రక్షించుకొనుము.

౨౦ తైలముతో దేహమును గట్టిగ రుద్దకుము. మిక్కిలి యుప్పు, పులుసు, కారము, చేఁదు మూక్షమునైన పదార్థముల భుజింపకుము. విరోచనమున కౌషధములు తీసికొనకుము.

౨౧. మితముగ భుజింపుము. ఆచార వ్యవహారములఁ గ్రమముగ నర్తింపుము. మిక్కిలి యాసక్తితో శ్రద్ధగలిగి విద్య నభ్యసింపుము.

౨౨. సత్ప్రవర్తనము గలవాఁడవుగమ్ము. మితముగ భాషింపుము. సభలోఁజేర నర్హమగు గుణముల సంపాదింపుము.

౨౩. దండము, మేఖల (మొలత్రాడు) భిక్షాచర్య, స్నానము, సంధ్య, ధ్యానము, అగ్నిహోత్రము, గురుభక్తి, సాయంప్రాతఃకాలంబుల గురువునకు నమస్కరించుట, యనుశాసనముల ననువర్తించుట, నిషిద్ధములఁ బరిత్యజించుట, యివి నీ నిత్యకృత్యములు, తన కుమారున కీనీతులు దెల్పు దండ్రు లెంద

ఇక్కాలమునఁ గలరో మీరే లెక్కింపుఁడు. ఎన్నియో యుగములకుముం దాచరణమందుండిన వీనిని నిప్పుడిప్పుడు పాశ్చాత్యశాస్త్రజ్ఞులు మేలైనవని మెచ్చుకొని వ్రాయుచున్నారుగాని యీయాచరణమం దుంచినవారుగారు. మన పద్ధతులు శ్రేయస్కరములనియుఁ దమవి బాగు లేవనియు వారు దుఃఖించుచుండ వారి పద్ధతుల కేకారి మనవా రేడ్చుచున్నారు. “కాలస్యకుటిలాగతిః”.

ఆర్యులారా! యవిద్యావ్యాధి పుట్టినవిధము పెరిఁగి యిప్పుడు జన్నిగాఁ బరిణమించియుండు విధము సంగ్రహముగా వివరించితిని. ఈ పెట్టుమందువలనఁ గలిగిన సన్నిపాతమునకు గాటమైనచికిత్స చేయకుండినచో రోగి యేగతిఁ బట్టునో నేను జెప్పవలయునా? ఈ రోగులకుఁ గన్నులకుఁ గల్కము వేయవలయును. లోపలికి మందీయవలయును. ఈ యంటువ్యాధి యితరులఁ బీడింపకుండునట్లు కాపాడుకొనవలయును. ఇట్టి ఘనవైద్యు లెందఱుగలరో. ఈరోగమునకుఁ దగినమందు జాతీయవిద్యయే. అది చక్కఁగఁ దెలిసి ప్రయోగించిననే మంచిఫలము నొసఁగునుగాని మరలఁ బాశ్చాత్యవిద్యాబోధనప్రకారమే దీనిని స్థాపించినయెడలఁ గీడు మూఁడునుగాని మేలు కలుగదు. నాకుఁ దోఁచిన విధము నేను విన్నవించుకొనెదను.

శ్రీ రామాయ నమః.

ఆర్యవిద్యోపన్యాసము.

మూడవ భాగము.

ఆర్యులారా!

మొదటి భాగములోఁ దంత్రి మనకు యోగ్యమైన యాహారము పెట్టక పస్తుపెట్టి, యపథ్యాహార మేయుద్దేశముతోఁ బెట్టినదియు, సవతితల్లి రాజ్యప్రీతితో మనల నాదరించుచుండునదియుఁ దెలుపఁబడెను. ఇట్టి వ్యాధి జనియింపకుండుటకై మన పెద్ద లెట్టి పథ్యభోజనము నౌషధములు సేవించుచుండిరో యది రెండవభాగమునఁ జెప్పఁబడెను. ఇప్పుడు వ్యాధి జనియించి ముదిరి సన్నిపాతముగఁ బరిణమించిన కాలమున వ్యాధియొకటి యున్నదని తెలిసికొని మేలుకొంటిమి. పూర్వులు సేవించిన యౌషధములు పథ్యము లీకాలమున సేవించిన మేలుగలదా? లేదేని మఱి యేదైన సేవింపవలయునా? లేక యనుపాన భేదములతో నా యౌషధముల సేవింపవచ్చునా? వ్యాధి తెచ్చిపెట్టినవారినే కుదుర్పఁ బ్రార్థించుట మేలా? వే ఱౌషధములు సేవింపవలయుననిన వలయు

ధన మెచ్చటనుండి తేవలయును ననునవి విచారింపవలసి యున్నది.

అపథ్యభోజనము పెట్టి వ్యాధి గలిగించినవా రజ్ఞానముచే నట్లు చేసినవారైరేని వారిని బ్రార్థించిన మేలుగలదు వారే యుద్దేశముతో నపథ్యభోజనమిడిరో తెలిసికొంటిమి. వారేఫలముగోరి యేవిత్తనము నాటిరో యా ఫలమే ఫలించెను. అట్టివా రిప్పుడా చెట్టును గొట్టివేయుమనినఁ గొట్టివేయుదురా? మన కేది యపథ్యమని మన మంగలార్చుచున్నారమో యదియే మీకుఁ బథ్యమని వారు వాదించుచు బలాత్కారముగఁ దినిపించుచున్నారు. మన యిష్టమువచ్చిన పథ్యభోజనము చేయనీయరు. కావున వారిని వేఁడికొని ప్రయోజనము లేదు. పాఠశాలలయందు మన యిష్టమువచ్చిన పుస్తకములఁ జదువనీయరు. మన దేశపుసంగతులు చెప్పరు. మన నీతిమతాచారములఁ గఱపరు. వారి యెంగిలి మెతుకు లాశించితిమా యిన్ని నిర్బంధములకు లోపడవలసివచ్చును. కావున వారి ధనమున కొక సాష్టాంగనమస్కార మాచరించి మనకు దేవుఁడిచ్చిన యంబలి గంజితోనే మనకుఁ బథ్యమైనదాని నాచరించుకొనుట బుద్ధిమంతుల లక్షణము.

మన మిచ్చిన ధనమేకదా మనకు వా రిచ్చుచున్నారు. వారు సీమనుండి తెచ్చియిచ్చుచున్నారా? మన సొత్తు మనము గ్రహించిన దోషమేమి? మన మిచ్చిన బాటపన్నుతో బాటలు

చక్కఁజేయుఁగా దానిపై నడచుచున్నారమా లేదా యని కొందఱ అనుచున్నారు.* ఇట్టి విపరీత బుద్ధిమంతులకేమి ప్రత్యుత్తరము చెప్పుదును? మన మిచ్చిన ధనమఁట! నహావా దాతృత్వము!! ఇచ్చుటకు నూరకుండుటకు మనకు స్వాతంత్ర్యము గలదా? ఇచ్చుట లేదనిన నిల్లువాకిలి గొడ్డుగోద తెగనమ్మి తీసికొనిపోదురని యీ మహోదాత లెఱుఁగరు కాఁబోలు. మనసొత్తు మనకిచ్చు నభిప్రాయమే సత్యమగు నేని మన కందు స్వాతంత్ర్యము గలదేని మన భాషల నేల నణఁగఁద్రొక్కి యన్యభాషలఁ బ్రబలఁజేయవలయును? మన భాషలఁ బండితులగువారికి ౧౦-౨౦లు జీతములైన నాంగ్లభాషోపాధ్యాయులకు ౪౦౦-౫౦౦ ఏల జీతము లియ్యవలయును? ఆర్యజాతి నీతిమత దేశాభిమానములఁ గలిగించు పుస్తకముల నేల నిరాకరింపవలయును? మన దేశమహిమ మన పూర్వుల మాహాత్మ్యము బోధింపక తమ పేరులనుగుఱించి పండితులగుఱించి కవుల గుఱించి తమ బలపరాక్రమములగుఱించి విశేషముగ మనకు బోధింపనేల? వానిఁ బఠింపుమని బాధింపనేల?

---

* కల్లుసారాయములవలన వచ్చు వరుమానమునుండి విద్యాభివృద్ధికై యిచ్చుచున్నారమను ప్రభుత్వమువారి వాక్యము వీరికిఁ గర్ణతాడితము కాలేదు కాఁబోలు. దీని యర్థమేమి? మనము త్రాగుఁబోతులైన మనబిడ్డలకుఁ జదువు వచ్చును. కీర్తిశేషులైన బాలగంగాధర తిలక్కుగారు చెప్పినట్లు మన బాలురకు నెక్కువవిద్య రావలయుననిన మన మెక్కువగఁ గల్లుసారాయము త్రాగవలయు ననియేకదా యేర్పడుచున్నది. మనము త్రాగుబోతులైనఁ గావలయును విద్యాహీనులైనఁ గావలయుననికదా వాస్తవార్థము.

ఆర్యులారా! వీరివాదము నాలోచింపఁగా మన పశువుల చర్మములతోఁ జేసిన మేజోళ్లనే వారు తొడుగుచున్నారు గావున వానితో వారు కొట్టినప్పుడు మహాప్రసాదముగా గ్రహించి యీ బుద్ధిమంతు లూరకుందురని తోఁచెడి. వీరి యింటి గుమాస్తాలతో వీరి దంతములను దొంగలు రాలఁ గొట్టిరేని మన గుమాస్తాయి చేసినపనియే యని యీ ప్రాజ్ఞులు సంతసింతురు కాఁబోలు. ఈ విషయమున నా యభిప్రాయ మేమన:—విద్యావిషయమున సర్వస్వాతంత్ర్యము ప్రజలదై యుండవలయును. ప్రజలయం దనురాగము గలవారైరేని యీ నెపమునఁ బ్రభుత్వమువారు రాఁబట్టుకొను పైక మంతయు ధర్మముగాఁ బ్రజల కిచ్చివేయవలయును. ప్రథమ గౌరవము దేశదేశభాషలకును రెండవ గౌరవ మన్యభాషల కీయవలయును. ఇంతేగాని విద్యావిషయమునఁ బ్రభుత్వమువారి కెట్టి సంబంధముండరాదు. భాషాగౌరవమునఁ దారతమ్య ముండరాదు. రాజకీయ వ్యవహారములన్నియు దేశభాషలలో జరుపవలయును గాని తదితరభాషలలో జరుపరాదు. దేశభాష చక్కఁగాఁ దెలిసినవాఁడు గాని యధికారిగా నియమింపఁబడఁ గూడదు.*

---

* శ్లో॥ స్వస్థాన వేషభాషాభిమతాస్సంతో రసప్రలుబ్ధధియా।
లోకేఽవహాస్యంతే నైకృతకావ్యాని చాన్యదపహాయ॥ నన్నయభట్టీయము.
నిజదేశంబుల వేషభాషలపయిన్ నిత్యాభిమానస్థులై
ప్రజ మెచ్చన్ రసలుబ్ధబుద్ధులగుచున్ బ్రాజ్ఞుల్ స్వదేశ్యంబులే
నిజముం గాని యన్యదేశములవానిన్ మెచ్చ రెప్పట్టునన్
[illegible] గావన! ప్రస్ఫుటార్థరసముల్ గావించు నెల్లప్పుడున్॥ అప్పకవి.

ఇంక జాతీయ విద్యాభ్యసనపద్ధతులు ప్రచారములోనికిఁ దెచ్చుటెట్లో చూతము. ఈ విషయమున మనకుఁ గాఁపులు గొల్లలే గురువులు. గడ్డిగాదము పెరిఁగిన మడిలోఁ బైరు పెట్ట వలయుననినఁ గాఁపు లేమిచేయుదురో, కొండలయందు విపరీతముగా నెండిన కసవు కట్టెకంప పెరిఁగి పాములు లోనగు దుష్టజంతువులకు నివాసమై పశువులు మేయుటకు వల్ల లేనప్పుడు కొండల గొల్లవాండ్రేమి సేయుదురో యదియే యిప్పుడు జాతీయవిద్యాస్థాపకులు చేయవలయును.

జాతీయవిద్య స్థాపింపవలయుననిన (౧) జాతీయవిద్య యందు స్వప్రభుత్వము సంపాదింపవలయును. (౨) జాతీయ విద్యావంతులై దానియం దభిమానముగలవారై దేశక్షేమము గోరి విద్యాదానముచేయ శక్తిసామర్థ్యములు ప్రీతి గల యుపాధ్యాయుల సంపాదింపవలయును. ఇప్పుడు బి.ఏ.డిగ్రీ, ఎం.ఏ. డిగ్రీలు సంపాదించిన వారు స్వవిద్యానీతిమతాచార శాస్త్ర పురాణ జ్ఞాన శూన్యులయినేని వారిని గురువులుగ నేర్పాటు చేయరాదు. వారి బి.ఏ డీ.లతో ఎం.ఏ.డీ.లతో మనకుఁ బనిలేదు. రెండును గలసినవారు లభించరేని యవశ్యము గ్రహింపవలయును. బోధన పాఠశాలయం దుత్తీర్ణులమైతి మను వారును నంతమాత్రమున గ్రాహ్యులు కారు.

జాతీయవిద్య యని పేరుమాత్రము పెట్టి మరల విజాతీయుల పద్ధతులనే యనుసరించి విద్య నేర్పఁబడునేని యది నేతిబీరకాయవంటిదగును. బోధింపఁబడు పద్ధతులు, పఠించు గ్రంథ

ములు, సర్వము జాతీయములై యుండవలయును. బోధించు వారును స్వదేశ-వేష-భాషాభిమానులై యుండవలయును. అప్పుడే యది జాతీయమనిపించుకొని జాతి ఫలంబుల నొసంగును. భాషా-నీతి-మతాచారములందే జాతీయ విజాతీయ భేదముగాని శాస్త్రవిషయములందుఁ గానరాదు. శాస్త్రవిషయము లొకరి సొత్తుగాదు. అన్యభాషలలో వ్రాయఁబడినంత మాత్రమున శాస్త్రవిషయములు విజాతీయములుగావు సత్యముఁ జెప్పుము. దైవమును బూజింపుము దేహమును మనస్సును బరిశుద్ధముగ నుంచుకొనుము, నాలుగు రెండు కలసిన నాఱగును. ఇట్టి విషయము లెందున్నను సత్యములే కావున గ్రహింపవచ్చునుగాని నేర్పునపుడు స్వభాషలోనే స్వభాషా గ్రంథమూలముననే నేర్పవలయును. భూమికి నాకర్షణశక్తి గలదని చెప్పవచ్చునుగాని న్యూటన్ కనిపెట్టినాఁడని చెప్పరాదు. భాస్కరాచార్యులు కనిపెట్టెనని చెప్పవలయును. భూమి వట్రువగా నున్నదని సూర్యుని జుట్టి భూమి తిరుగుచున్నదని తొలుతఁ గనిపెట్టినవారు మనవారే. కవులలో షేక్స్పియర్ యుత్తముఁ డనరాదు. ఆంగ్లకవులలో నుత్తముఁ డనవలయును. షేక్స్పియ రాంగ్లకాళిదాసుఁ డనవలయునుగాని కాళిదాసుఁడు హైందవ షేక్స్పియ రనరాదు. ఇట్లే తక్కినవి. బడులయందు బాలురు నేర్చవలసినదేమో మనము నిశ్చయించుకొంటిమేని యెట్టి గురువును సంపాదింపవలయునో స్పష్టమగును.

ఈ పల్లెకూటమునందుఁ జదువు బాలురు ౫ సంవత్సరములకుఁ బైపడిన వయస్సుగలవారై యుండవలయును. అంతవఱకు వీరిని సన్మార్గమున శిక్షింపవలసిన భారము తల్లిదండ్రులది. గృహమే పాఠశాలయని మున్నే వచించితిని.

ఈ బాలు రధమపక్షము ౧౦ సంవత్సరములు వెళ్లువఱకైనను నీ పాఠశాలయందు విద్యాభ్యాసము చేయవలయును. ఈనాలుగైదు సంవత్సరములలో వీరికి సర్వము దేశభాషయందే నేర్పవలయును. ఈ కాలములో వీరు దేశభాషయందుఁ జక్కఁగా వ్రాయుటకు, భాషాగ్రంథములు చక్కఁగఁ జదువుటకు, సామాన్య కాఠిన్యముగల గ్రంథము లర్థము చేసికొనుటకు లౌకికవ్యాపారోపయుక్త మగునంతమాత్రము గణితము, కొంతవఱకు లోకతంత్రము, నేరువవలయును. స్వగ్రామ స్వమండలమునఁగల తీర్థములయు క్షేత్రములయుఁ బ్రభావంబును నందు నివసించిన పూర్వపు మహనీయుల (కవులు-పండితులు-దాతలు-లోకోపకారపారీణులు-ప్రసిద్ధపురుషులు-పుణ్యస్త్రీలయుఁ) చరిత్రములు నేరువవలయును. పురాణకథల నేరువవలయును. పాఠశాలయందు గోడలకుఁ బూర్వకాలపువారిలో నిప్పటివారిలో దేశభక్తులు-దేవభక్తులు-వీరులు-పండితులు-లోకోపకారపారీణులు-యోగులు-జ్ఞానులు-పతివ్రతలు-పుణ్యక్షేత్రములు-తీర్థములు లోనగువాని పటములనెల్లఁ దగిలించి తద్విషయమై కొంచెము కొంచెముగనైన బాలురకుఁ దెలియునట్లు చెప్పవల

యును. మన పూర్వుల మహిమయు మన దేశమహిమయుఁ జక్కఁగ బోధించి పూర్వ మెంత యున్నతస్థితియందుండినది యిప్పుడు మన మెట్టి దుస్థితియం దుండునది యంతఃకలహములవలన నెట్లు చెడినది మరల బాగుపడు మార్గము బోధింపవలయును. ఈ పాఠశాలయందుఁ గాఫీనీళ్లు, తేయాకునీళ్లు, పొగాకు నుపయోగించువారు చేర్చుకొనఁబడరాదు. ఇట్టి దుర్గుణములుగలవారి బిడ్డలనుగూడ చేర్చుకొనరాదు. బాపన కల్లుగుడిసెలఁ బాడు పెట్టింపవలయును. వీని నుపయోగించుట వలనఁ గలుగు కీడు చక్కఁగ బోధించి బాలురమాత్రమేగాక పెద్దవారుకూడ దేహనాశము, ధననాశము గావించు నీ దురాచారముల మానునట్లు చేయవలయును. ఈవిషయమై శ్రీకృష్ణలీలామృత పీఠికనుండి కొంత యనువదించెదను.

"కావున నార్యవంశ సంభూతులగు మిత్రులారా! మీరు స్వశ్రేయస్కాముల రయితిరేని యాహారనియతిని బాటింపుఁడు. ఆఁకలి నణఁప సాత్త్వికాహారమును గొందురుగాని భోగార్థము భోజ్యాభోజ్యములు వేళావేళలు పాటింపక యేకళ్లలమైన నోరఁ గొట్టుకొనకుఁడు. ఇది తత్కాలమున భోగముగఁ గానవచ్చినను రోగహేతువు. భోజ్యాభోజ్య, మేధ్యామేధ్య, వేళావేళల విచారములేక గతుకు మనుష్యునకుఁ బందికి నేమిభేదము? అనావశ్యకముగ భుజించుటవలన నెన్నియో కీడులు గలవు. ఆరోగ్యము నష్టము, వృథా ధననష్టము. ఇంద్రియలోలత్వము

లాభము. ఒకప్రక్క నొకపూఁట నంబలికైన లేక బీదలు కృశించుచుండఁ జూచుచు మనము వ్యర్థభోజనము చేయవచ్చునా? మనము వ్యర్థభుక్తి మానినయెడల బీదలకుఁ గొంత ప్రత్యక్షముగనో పరోక్షముగనో యాహారమును గల్పించినవార మగుదుము కదా. లోకసేవ యిదియే. "లోకసేవ లోకసేవ" యని "దేశభక్తి దేశభక్తి" యని గంతులు వెట్టుటో యాలోచింపుఁడు."

"దృష్టాంతము నిమిత్తమై మహామారివలె మనవారియందు వ్యాపించియుండు నొండు తెగులు గుఱించి చెప్పెదను.

ఇప్పుడు మనవారు విధినిషేధములు పాటింపక మేలుఁగీడ్లరయక లాభనష్టము లాలోచింపక పిన్నలు పెద్దలు మగవారాఁడువారు ముత్తైదువలు ముండమోపులు ధనులు నిర్ధనులు వేలాను వెఱ్ఱిగఁ ద్రాగు టీకాఫీనీళ్ల గుఱించి యాలోచింతము."

"టీ కాఫీనీళ్లవలని లాభము.

విషపదార్థము లెట్లు మందులోఁ జేర్చి రోగుల కీయవచ్చునో యట్లు వీనిని నౌషధములుగా నీయవచ్చును.

నష్టములు.

ఆహారములా? కావు. అన్నమువదలి వీనినే త్రాగి జీవించువాఁడు లేఁడు.

ఆరోగ్యకరములా? కావు. ఇవి తొలుత జీర్ణకోశమును దుర్బలముఁ జేయును. జీర్ణకోశము చెడినప్పు డనేకరోగములు

పుట్టవలయునో యీయా దేహతత్త్వము కొలంది మలలు మధు మేహము శూలలు నేత్రవ్యాధులు లోనైనవి కలుగును.

బలకరములా? కావు. సారాయమువలెఁ దత్కాలము నకు నరముల కుద్రేకము కలిగించినను బిమ్మట నరముల నంత కంత దుర్బలములఁ జేయును.

రుచ్యములా? చల్లారినతరువాతఁ ద్రావినయెడల వాని రుచి తెలియును. ప్రత్యక్షముగఁ జేఁడనీళ్లే.

ఆవశ్యకములా? కావు. సాధారణముగాఁ దొమ్మిది పది గంటలలోపల భోజనములగును గనుక నీలోపల నాహారము గొనుట యావశ్యకము గాదు.

ధనలాభముకలదా? లేదు. వీనికిఁ బెట్టుద్రవ్యము పాశ్చాత్యులు తినిపోవుచున్నారు. దీని కుపయోగించు చక్కెరకై యిచ్చుద్రవ్యము లక్షలకొలఁది పరదేశములకుఁ బోవుచున్నది. దేశములో నుత్పత్తియగు పాలు వీనికై యుపయోగించుటచేతఁ బాలు పెరుఁగు నెయ్యి వెలలు మిక్కుటమై సహింపరాకున్నవి. ఆహారపదార్థము లయిన పాలు పెరుఁగు నెయ్యి దుర్లభ మగుట వలనఁ గలుగు కీడు బుద్ధిమంతు లాలోచింపవచ్చును. అంతియ గాక యీపాలమ్మువా రెన్ని దొంగతనములకు నసత్యములకు ద్రోహములకైన జంకకున్నారు. దూడలకుఁ బాలు లేకుండఁ జేయుటచే వాని నోటిపాలు తీసిన పాపమునఁ డీ కాఫీనీళ్లు త్రాగువారు పోవుచున్నారు. మంచి దూడలు కఱవగుచున్నవి.

ఇంతేకాదు. వీనిని త్రాగుటవలన సంభవించిన రోగములకై వైద్యులకు దండుగులును జెల్లింపవలసి యున్నది. కాఫీహోటల్సనఁబడు బాఁపన కల్లుగుడిసెలలో నొకఁడు త్రాఁగిన యెంగిలి బోకితోనే యందఱు త్రావుటవలన నాచారము మాలలపాలై పోవుట యటుండఁ నొకరిరోగము లొకరికి సంక్రమించుచున్నవి. ఈగుడిసెలలోని బాఁపన యూడిగవాండ్రు కాఫీబదులు సీకాయ విత్తనములను జక్కెరబదులు బెల్లపు గోతముల నానఁబెట్టిన నీళ్లను నుపయోగించుచున్నారు. దేనికిని బనికిరాని వారీ గుడిసెలవలనఁ ద్రాఁగుఁబోతుల మూలమున ధనికులగుచున్నారు.

సారాయమునకు వీనికి నించుకైన భేదము లేదు *బాలెంతలు త్రాగిరా బిడ్డలకుఁ జేటు. ఇట్టి విషపదార్థములను గొందఱు తమ చేతులార శిశువులకుఁ బోయుచున్నారు. వీరు పూతనలో రెండు కాళ్ల పశువులో."

---

*"There was a time when tea and coffee were considered harmless beverages but Mr. Bernar Macfadden, Dr. Kellogg and others have shewn that they are as harmful as alcohol in the long run. Dr. Kellogg thinks that "more harm is done at the present time by tobacco, tea and coffee, then all forms of alcoholic drinks combined" and he deems it of the greatest importance that the efforts of temperance workers should be turned in that direction."

THE INDIAN HUMANITARIAN.
Jan. & Feb. 1921.

దేశసేవకులమని వేషములు వేసికొని తిరుగు ప్రశాస్త్రులారా! మీరు తొలుత నీచమేధ్యరసమును పానముచేయు దురభ్యాసమును జాలించిన దేశమున కెంత మేలుగలదో యాలోచింపుఁడు. అట్టులే యనారోగ్యకరములు ననావశ్యకములు ధననష్టికరములు విజాతీయములగు నుడుపుల మానుఁడు. ఈమాత్రము చేయువారు దేశప్రజల కెంతో మేలు చేసినవా రగుదురు. కొంతవఱ కానశ్యకము వంశపరంపరాగతము ననిషిద్ధమునగు కల్లును హీనజాతులవారు తటాలున మానుకొనఁగా బ్రాహ్మణు లీ టీకాఫీనీళ్లను మానలేని నింత కంటె నీచులెవరు? హీనజాతులవారు ఛీ కొట్టునట్టి దుర్గుణము బ్రాహ్మణులు మానరు. పొగచుట్ట కాల్పఁగా దానినుండి వెడలు పొగ పీల్చువారి యారోగ్యముకూడఁ జెడిపోవును.

అన్ని దుర్గుణములు మానుటకు నన్ని కార్యములు చక్కఁగ నెఱవేఱుటకు దేశసేవ ఫలవంతమగుటకు దేవసేవ తొలుతఁ గావింప వలయును. దేవసేవ చేయువారికి సకలకార్యములు సఫలములగుటయే కాక యైహికాముష్మికసుఖంబులును గలుగు. దైవసాహాయ్యము లేక యేకార్యము నెఱవేఱదు. కావున దైవబలము మొదట సంపాదించుకొనవలయును. దేవసేవచేసి దేశసేవ చేసిన సకలము వశపడునని యాశబ్దముల విశేషాక్షరముల వరుసయే తెలుపుచున్నది. అటుగాక దేశసేవ ముందుంచి దేవసేవ వెనుకకు నెట్టిన నది శవసేవయని యాపదముల విశేషాక్షర

ముల ననుసరియే తెలుపుచున్నది. కావున దేవసేవ చేయుచు దేశసేవ చేసినయెడల దానికిఁ గావలసిన బలధైర్యస్థైర్య సహాయసాధన సంపత్తులన్నియు దైవమే సమకూర్చును. న మే భక్తః ప్రణశ్యతి యని భగవంతుఁడు చెప్పెనుగదా.”

ప్రతిబాలుఁ డైదుగంటలకు నిద్ర లేవవలయును. దైవ ప్రార్థనతోడ నిద్రపోవవలయును. దైవప్రార్థనతో నిద్ర లేవవలయును. నిద్ర లేచిన వెంటనే మలమూత్రవిసర్జనము గావించి పండ్లుదోముకొని స్నానముచేసి శుచియై దైవప్రార్థనము గావింపవలయును. పాఠములు చదువుకొనవలసి యుండిన నావల బడికిఁ బోవునఱకుఁ జదువుకొనవలయును. ప్రాతఃకాలమందే నిద్ర లేచుట స్నానము చేయుట చదువుట లోనగువానివలనఁ గలుగుమే లుపాధ్యాయుఁడు బాలురకు బోధింపవలయును. నాలుగు గంటలకే నిద్ర లేచి యుపాధ్యాయుఁడు కల్యకృత్యముల దీర్చి గ్రామమంతయుఁ దిరిగి బాలురనెల్ల నిద్దుర లేపవలయును. పోయినప్పుడు బాలుఁడు చక్కఁగఁ జదువుకొనుచున్నాఁడా? గుణము కలిగి పెద్దలు చెప్పినట్లు వినుచున్నాఁడా నిద్దురలేవఁగానే తల్లిదండ్రులకు దైవమునకు నమస్కరించుచు దైవప్రార్థనము చేయుచున్నాఁడా శరీరారోగ్యము చక్కఁగా నున్నదా లోనగు విషయములు విచారింపవలయును. పిల్లవాండ్ర దోషము లేవైనఁ గానవచ్చిన వెంట వెంటనే సవరింపవలయును. విద్యాబోధనకాల ముద

యమున ౭ మొదలు ౯ వఱకు సాయంకాలము ౩ మొదలు ౫ వఱకునై యుండుట మేలు. సాధ్యమైనవఱకు నిది పల్లెటూళ్ల బాలుర యితరవ్యాపారములకనఁగాఁ జేనికిఁ జెట్లకు దల్లిదండ్రుల కన్నము తీసికొనిపోవుట లోనగు కార్యములకు విఘ్నము కలిగింపని కాలముగా నుండినమేలు. ఐదుగంటలమీఁద బాలుర నాడుకొన విడువవలయును. ఉదయమున సాయంకాలమున దేహపరిశ్రమముగావింపఁ జేయవలయును. దానివలనఁ గలుగు మేలు దెలుపవలయును.* ఆటలు బుద్ధికి-దృష్టికి- దేహమునకు బలము లాఘవము గలిగించునవియై జాతీయములై ధనవ్యయముగలిగింపనివై యుండవలయును.† మధ్యాహ్నకాలమునఁ దీరికయున్నప్పుడు నీతిమతాచారబోధకములైన కథలు బాలురకుఁ జెప్పవలయును. నవ్వును గలిగించు వినోదకథలు చెప్పవచ్చునుగాని బండుబూతులు పోకిరి కథలు చెప్పరాదు. దేశమతాచారములకుఁ గారణములను జెప్పవలయును. ఈపని యుపాధ్యాయుఁడైనను జేయవలయు. లేక ప్రత్యేక పండితునిచే గ్రామజనులు చేయింపవలయును.

రాత్రులందు ౮ గంటలమీఁద రామాయణ భారత భాగవతాది గ్రంథములను బురాణముగఁ బెద్దవారికిఁ జెప్పవలయును. ఇది పెద్దవారికి బోధనశాల. ౧౦ గంటలమీఁద మేలు

---

* పగలు చదువుకొనఁ దీరికలేని బాలురకు బాలికలకు రాత్రి ౭-౩౦ మొదలు ౮-౯ గంటల వఱకు విద్య నేర్పవలయును. † ఇప్పటి టెన్నిసు, బాడుమిణ్టన్ లోనగు విహారీయములు ధనైకసాధ్యములు వ్యర్థములు నగు నాటలాడరాదు. చిడిగుడు లోనగు నాటలు శ్రేష్ఠములు.

కొనరాదు. లేఁతవయస్సు బాలురు ౮ గంటలకును గొంచెము పెద్దవారు ౬ గంటలకుఁ బండుకొనవలయును. పగటినిద్ర మాన వలయును. ఏకాదశి శివరాత్రులందుఁ దప్ప విశేషజాగరణము మేలుకాదు. పిల్లవాండ్రు పలుమాఱుతిను దుర్గుణములు మాన్ప వలయును. పిల్లవాండ్ర నేమైనఁ బ్రశ్నలు వేయుఁడని వానికిఁ బ్రత్యుత్తరములు చెప్పుచుండవలయును. దురాచారములను గురువు తొలుత మానవలయును. సదాచారమునకు సద్గుణము లకుఁ దాను మార్గదర్శియై తన్నుఁజూచి బాలురు గ్రామజనులు నేర్చుకొనునట్లు వర్తింపవలయును. తా నసత్యమాడక యాడు నట్టివారికి బుద్ధి చెప్పవలయును. కాఫీ, తేయాకు, పొగాకు తాను మానవలయును. బాలురు పాఠశాలఁ బ్రవేశించిన వెంటనే మరల నింటికిఁబోవునపుడును గురువునకు నమస్కరించి యాయనచే దీవన పొంది పోవలయును. వీథులలో నెండైన గురువుగాని పెద్దలుగాని యెదురైన నమస్కరించి వారి కడ్డము పోక వినయముతోఁ దొలఁగిపోవలయునని బాలురకు నేర్పవల యును. ౮-వ యేఁడు మొదలు బాలురకుఁ బ్రాణాయామము నేర్పవలయును. దానివలనఁ గలుగుమేలు బోధింపవలయును. యమనియమము లాదినుండి యభ్యసింపఁ జేయవలయును. ౮ సంవత్సరములు మొదలు ౮౦ సంవత్సరములవఱకెట్టివారైనను నేజాతివారైనను స్త్రీలైనను బురుషులైనను బాలురైనను నభ్య సింపవచ్చును. బాలురకుఁ గన్నులు, కాళ్లు లోనగు నంగముల నారోగ్యస్థితియందుంచుకొను విధము స్నానభోజనవిధానము నేర్పవలయును. ఈవిషయములు బాలకహితచర్య కుమారహిత చర్య కుమారీహితచర్యలయందును, ఆర్యకథారత్నావళులం

దును వివరింపఁబడెను. ప్రతిబాలుని దేహ మనస్స్థితిగతులఁ గని పెట్టి వానికివానికిఁ దగినట్లు బోధింపవలయునుగాని యింగ్లీషు పాఠశాలలయందువలెఁ గలిపికొట్టరాకస్తురిరంగా యనరాదు. ఉత్తరకాలమున నెవ్వఁ డేయేవృత్తి నవలంబించునో దానికి దానికిఁ దగిన విషయముల నాయాబాలురకు విశేషముగ బోధింపవలయును. ఆయావృత్తులందు ధర్మమార్గమునఁ జరించు టెట్లో, యెట్లావృత్తియందుఁ బ్రావీణ్యము గలిగించుకొనవచ్చునో యావిషయ మాయాబాలునకుఁ దగినట్లు బోధింపవలయును. ఇవన్నియుఁ గాలక్రమముగ వయస్సు వచ్చుకొలఁది నేర్పవలయునుగాని ప్రారంభదినమందే యన్నియుఁ బ్రారంభింపఁజేయరాదు. చదువుట వ్రాయుట లెక్కలు వీనికిఁదోడు వ్యాకరణము అమరము నేర్పవలయును. ఇవి యుత్తరకాలమునఁ దోడుపడును.

అమావాస్యలు, పాడ్యములు, పున్నమలు, గ్రహణదినములు ముఖ్యములైన పండుగుదినములు వ్రతదినములు విశ్రాంతి దినములుగ విడువవలయును. ఇప్పటి పరీక్షానిర్బంధములు నిర్మూలింపవలయును.* విద్యవలన జ్ఞానమువచ్చుట ప్రధానము

* ఇప్పటి పరీక్షాపద్ధతులు హానికరములు. తరగతులు బాలుర యోగ్యత ననుసరించి యుండవలయునుగాని సంవత్సర కాలనిర్బంధమునను సరించి యుండరాదు. విద్యవచ్చుట ప్రధానముగాని కాలక్ష్యాప్తి ప్రధానముగాదు. ఆయాతరగతియందు నేర్చుకొనవలసిన విద్య వచ్చినవెనుక ౩-౪ మాసములకుమించి యాతరగతులలో నాబాలు నుంచరాదు. వెంటనే పైతరగతికిఁ బంపుచుండవలయును. ౬-వ సంవత్సరమున విద్యనారంభించినయెడల—

1-వ తరగతి—వర్ణక్రమము, గుణితము, రెండుమూఁడక్షరముల పదములు కలిపిచదువుట వ్రాయుట!

గాని నూటికి 30 వంతున గుణకములు వచ్చుట ప్రధానము గాదు. ఈ పరీక్షలు గుణకములు వీని కర్థమేమనఁగాఁ జదివిన దానిలో రెండువంతులు వ్యర్థమని చెప్పుచున్నది. కావున నింగ్లీషుపాఠశాలయందుఁ జదువువాఁడు రెండుపాళ్లు మూఢుఁడని యేర్పడును. ఆ యొకవంతు విద్యను బరీక్షకాఁగానే యిప్పటి విద్యార్థి దుమ్ములోఁ బొరలాడిన కుక్క దేహముజాడించి దుమ్ము దులుపుకొని లేచినట్టులా కొంచె మా పరీక్షమందిరమందే వదలి వచ్చుచుండును. వ్యర్థపాఠములు చదువనేల? మఱవనేల? ౧౦ సంవత్సరముల ప్రాయములోపల నీవిధముగఁ బునాది స్థిర పడియుండును గనుక నావల వ్యావహారికభాషను జీవనోపాయ మునకుఁ గావలసిన వృత్తివిద్యను నభ్యసింపవచ్చును.* ప్రకృతి

2-వ తరగతి—సులభ వచనగ్రంథపఠనము, ఎక్కములు, సంకలనము, అమరము, చిన్న నీతిపద్యములు, విభక్తిబోధిని.

3-వ తరగతి—లెక్కలు, పద్యములు (అర్థసహితము), అమరము, వ్యాకరణము, భూగోళము (స్వదేశవిషయము), అన్యభాష.

4-వ తరగతి—ఉద్గ్రంథపఠనము, అమరము(అర్థగ్రహణము), లెక్కలు, వ్యాకరణము, భూగోళము, అన్యభాష.

తక్కినవిషయము లుపాధ్యాయుఁడు వాగ్రూపముగఁ దెలుపవలయును! పఠించునట్టి భాషాగ్రంథములు నీతి మతాచార దేశాభిమానబోధకములై యుండవలయును. భాషాప్రావీణ్యము గలిగింపఁగోరినచోట నమరము నేర్పవలయును!

* మీఁదిపద్ధతులప్రకారము ౧౨-వ సంవత్సరము దాఁటువఱకు విద్య నేర్చుకొనువానికి నిప్పుడు బి. ఏ. పరీక్షయం దుత్తీర్ణుఁ డయినవానికంటె నెక్కువ స్వభాషాజ్ఞానము, లోకజ్ఞానము, స్వజన దేశ మతాభిమానము, లెక్కువగ గలవాఁడై యుండుట నిస్సందేహము. ఇది యుపాధ్యాయుని శక్త్యాసక్తులకొలఁదిఁ దారతమ్యము వహించియుండును.

శాస్త్రములు పఠనీయములు. శిల్పకళలు, వాఙ్మయము, అధ్యాత్మవిద్య మతవిషయములు పఠనీయములు. బాలురకుఁగాని యుపాధ్యాయునకుఁగాని కుర్చీలులోనగు నున్నతాసనములు కూడవు. చాఁపయో చిత్రాసనమో కృష్ణాజినమో వేసికొని యుపాధ్యాయుఁడు కూర్చుండవలయును. బాలురు నేలఁగాని తాటాకు చిఱుచాఁపలమీఁదఁగాని కూర్చుండవలయును. బల్లలు కుర్చీలు వీనినిమిత్తమై ధనవ్యయము చేయరాదు. బాలురు వంగి కూర్చుండరాదు. వ్రాయరాదు. గాలికిఁ బ్రవేశము గలట్టి విశాలమైన కొటము పాఠశాలగా నుండఁదగును. పాఠశాల యూరినడుమ నుండరాదు. గ్రామమునకుఁ గొంచెము దూరమున నుండవలయును. పెంకులు కప్పినవిగాని సత్తురేకులు గప్పినవికాని కూడవు పూరికప్పినవి చాలును. ఇది యుపాధ్యాయు నింటియందుఁగాని చేరికగఁగాని యుండుట మేలు.* ఉపాధ్యాయు లప్పుడప్పుడు పండితులను పెద్దమనుష్యులను బిలిపించి వారిచే నుపన్యాసము లిప్పించి యెఱుఁగవలసిన విషయము లెఱిఁగి జరిగెడువానిపై వారి యభిప్రాయము తీసికొనుచుండవలయును. పాఠశాలకు సంబంధించిన యొక పుస్తకభాండాగార ముండవలయును.

మీఁద సూత్రప్రాయముగఁ జెప్పిన యన్నిటికిని సరియైన కారణములు గలవు. గ్రంథ విస్తరభీతి వివరింపలేదు.

ఇంకొక విషయము చెప్పి ముగించెదను. మీఁదఁ జెప్పిన ప్రకార మంతఃకరణశుద్ధిగాఁ బ్రవర్తించు నుపాధ్యాయునకు

---

* నిప్పుభయము గల గ్రామములందు వెదుళ్లపై వెదురుచాఁపలు పఱచి వానిపైఁ బెంకు కప్పవలయును.

సర్వకాల సర్వావస్థలు బాలురతోనే సరిపోవుచుండును. ఆ కారణముచే నాయనకు నితర జీవనోపాయము లేదు గావున నాయనను భరించు భారము గ్రామజనులయం దున్నది. పూర్వము వీరిని రాజులును లోకులును భరించుచుండిరి. ఇప్పుడు రాజు పరుఁడౌట నతఁడేమియు సాహాయ్యము చేయఁడు కావున గురువుల రక్షించు భారము లోకులయందే యున్నది. ఈకాలములో మనుగడకు నికృష్టపక్షమునఁ జూచిన నెలకు 30 రూపాయలకుఁ దక్కువపట్టదు. ఇదిగాక వార్ధకమందును గష్టసుఖములందును వినియోగించుకొనఁ గొంత ధనము కావలసియుండును. దీనివిషయమున నాకుఁ దోఁచున దేమనఁగా:—

ఒక పాఠశాలయందు సగమపక్షము ముప్పదిమంది విద్యార్థులయిన నుండవలయును. వీరు ౦-౮-౦ లు మొదలు ౧-౦-౦ వఱకు వారివారి విద్య స్థితిగతుల ననుసరించి యిచ్చుచుండవలయును ఈవిధముగ నెలకు ౧౫-౧౬ రూపాయిలైన వరుంబడి యుండవలయును. తక్కినదానికి గ్రామజనులు తమ కేవేవి పండనో యాయా ధాన్యములరూపముగను శాకాదులరూపమునను సహాయము చేయుచుండవలయును. దీనివలన నిచ్చువారికిఁ గష్టము నష్టము లేదు. చదువు చాలించుకొని పోవునపుడు వారివారి శక్తి వంచనము లేక గురుదక్షిణ లర్పింపవలయును. తమ యిండ్లలో శుభప్రస్తుతములు జరగినపుడు వస్త్రాది దానములచే గురువు సమ్మానింపఁబడవలయును. ఇవన్నియు నిప్పుడు గ్రామములందుండు నాచారము లేకాని క్రొత్తవిగావు. ఉపాధ్యాయులు బాలురయందుఁ గనికరముగలిగి చక్కఁగఁ బాలించి బోధించుచుండు రేని పిల్లవాండ్రే తల్లిదండ్రులతోఁ గలహించి

మూ వారికిం గాన యు ని

ఇప్పుడు చెప్పినపద్ధతి ప లయుంచె కా

దు అచ్చో వా గయు సార్థులకు నేలమట్టిను

కావు. నహా గ రాంబట్టు

శ్రీలారా స్వత కే శ్రీన ద్వ నది

యము చా సంగ్రహిం కేవల

మె కొం జై జె నిగాని కుమిం న

రి విషయమై కాని విద్య గుణించిగాని

ఎన్నెని మ న స్వవిద్యాభిమానము లే

తా మానము గల డు కానేర డు. స్వమ

దశాభిమాని కా జా . అభి

యుండవ యును.

నిమైన స్వ శాభిమా వ

కా జాల . దేవసా యుక్తము

కానక విద్య దే భి

నిస్త ంగళా

ంప్ప ము .

Pri re Madr

రూ. అ. పై

బమ్మెర పోతన రత్నములు, (కాలికో యిండు) . 0 14 0

(రం కాగితము) . 0

(భాగవతములోని మంచి పద్యముల [illegible] నేటి భక్తి నీతి స్తుతి వైరాగ్య [illegible] తరగతులుగా విభజించి కూర్పఁబడినవి. 500 [illegible] గలవు. ప్రత్యాం[illegible] దును సుదర్గమునఁ [illegible])

శ్రీకా[illegible]హస్తిమాహాత్మ్యము, (ధూర్జటికవి ప్రణీతము)

రెండవకూర్పు (బిండుకాలికో) . [illegible] 0

(సగముకాలికో) . 1 [illegible] 0

4 0

[illegible]ండము (శ్రీనాథప్రణీతము) (బిండుకాలికో) . 1 0 0

(స[illegible]ముకాలికో) . 0 1 0

[illegible]ంము 4-వ కూర్పు [illegible] 0 12 0

[illegible] 0 [illegible]

[illegible] 1-వ భా[illegible] 4 0

[illegible] 0 4 0

[illegible] 4

[illegible] 5

[illegible] 5

[illegible] 5

[illegible] 0 5

[illegible]

నుమంతుని ...రత్రము, ... (నిండుకొలి 7

2

...స వ ... (నిం... లి

2 వ *

3 వ ,

...ంగద... రి,త, ...

హి...చం ... కా...

...క అచ... (14 ... ండుకాలి) 0

హితచ

16,

...దీక్షకో 1

...నద ...త్త...

ఈ ... వ

1. ...మణాయ , ...దరాసు.

...క... , సంతపేట,

... సెవర్లై ... ప్రాశ ... ప్పించుకొనవచ్చు